స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

వెల కట్టలేని
మీ ఆనందానికి
15 రూపాయలు
ఓ లెక్కేనంటారా?

హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

నవంబర్-2013

₹15/-

Mohan Publications
Mohanpublication.com

ఆధ్యాత్మిక, జ్యోతిష్య, వాస్తు, ఆయుర్వేద,
మంత్రశాస్త్ర, స్మార్త గ్రంథములకు
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదురుగా,
రాజమహేంద్రవరం - 533101.

grantha nidhi
THE TREASURE OF PAGES
FIRSTEVER TELUGU FREE E-BOOKS
DOWNLOADING WEB PORTAL
www.granthanidhi.com
Granthanidhi.blogspot.in

ఆనందమానందమాయే...

ఇప్పుడు వంట బాగా రావాలంటే ఎటువంటి వాస్తుదోషాలు సరిచేసుకోవాలో శ్రీ ఆగ్నేయుంగార్నడిగి తెల్సుకుందాం!!


మొత్తానికి కోర్టులో మా ఇద్దరికే చెందేట్లు తీర్పు వచ్చిందోయ్!!
కానీ ఫీజు కింద ఇంటిని లాయర్ కు రాసిచ్చేయాల్సి వచ్చింది!!


సిగ్గులేని వెధవా.. ఇంకా బుకాయిస్తున్నావ్... నీ వేషం చూస్తేనే తెలుస్తోంది నువ్వు నేరం చేసుంటావని!!

అర్రె..ఆక..ఇంకా నువ్వు నా భార్యవేంటి? ఆ బాంధవ్యాలు ఆ లోకం తోనే తెగిపోతాయి తెల్సా!!!


నిజం చెప్పు ఈ పాలు ఎంగిలి చేశావ్ కదూ?!

వాళ్ళు ఏం చీర కట్టుకున్నారు ఏం నగలు పెట్టుకున్నారు వంటిపే కాకుండా... వంటల గురించి కూడా కాస్త వినండి!!
ఓ ఊరి వంట

స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

నవంబర్-2013 ✦ సంపుటి-10 ✦ సంచిక-7

Publisher&Editor : Ramu.P
Chief Artist : A.Dayakar
Cartoon Editor : A.V.M
Full Pillar : Bnim
Abroad Promoter : V. Pavan Kumar, USA
Well Wishers : Tanikella Bharani
Jaydev
Mallik
Sanku
Designing : Creative Graphix
Creative Team : Tumbali Sivaji
T.Chandra Sekhar
Rampa
P.V.Narayana
Ramsheshu
P.Priyatham
Mallikarjun.U

Address : HASYANANDAM,
#8-215/4,
Near Ramalayam,
Po:YERRABALEM
Pin 522 503,
Mangalagiri Mandal,
Guntur dist.
Ph : **9849630637**

email: **hasyanandam @yahoo.com**

Hyderabad, Cyberabad & Telangana Distributors:

Charminar News Agencies,
1-6-176/1, M.G.Road,
Khandoji Bazar, **Secunderabad-3.**
Ph:9346515813
J.N.Road, Abids, **Hyderabad.**

హాయ్... సానందంగా...

హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... సన్నిహితులకు దీపావళి శుభాకాంక్షలు!

అక్టోబర్ హాస్యానందం 'నేటి పెళ్ళిళ్ళు' ప్రత్యేక సంచిక అందరి ఆదరాభిమానాలు పొంది, మాకు అభినందలు అందజేసిన అందరికి కృతజ్ఞతలు.

మన కార్టూనిస్టులు హాస్యానందంపై చూపెడుతున్న ప్రత్యేక శ్రద్ధకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

మళ్ళీ మన కార్టూనిస్టులు పూర్వపు ఉత్సాహంతో కార్టూన్ కళని పునరుత్తేజం చేయడం... దానికి హాస్యానందం వేదిక కావడం మాకెంతో గర్వకారణం.

వచ్చే సంచిక నుండి 'క్యాప్షన్‌లెస్' కార్టూన్లకు ప్రతినెలా మూడు బహుమతులు అందజేయడానికి ముందుకొచ్చిన మా మిత్రులు శ్రీ సత్యనారాయణ గారికి కార్టూనిస్టులందరి తరపున హాస్యానందం కృతజ్ఞతలు తెలుపుకుంటోంది.

ఈ టెన్షన్‌మయ గజి(బిజి) జీవనంలో హాయిగా నవ్వుకునేందుకూ ఎవరికీ 'టైం' లేదంటున్నారు. కానీ మనకోసమూ కొంత సమయం కేటాయించి హాయిగా ఉల్లాసంగా ఉండేవిధంగా మన జీవనవిధానం ప్లాన్ చేసుకోవాలి.

ఆనందంగా మనశ్శంతితో ఉంటే ఏ రోగాలు మన దరి చేరవని ప్రపంచవ్యాప్తంగా శాస్త్రజ్ఞులు ఘోషిస్తున్నారు. మనకంటూ కొద్ది సమయం వెచ్చించి ఆరోగ్యకరమైన అలవాట్లను అరవరచు కుంటే సుఖశాంతులు మన స్వంతం!

ఈ నెల 14న 'డయాబెటిస్ డే' సందర్భంగా ఈ సంచికలో 'కలుపుకు పోతాం రండి!' అనే కథ ప్రచురించడం జరిగింది. నేటి పరిస్థితులకు అద్దం పట్టేదీ కథ! ఇలాంటి 'జబ్బులు' వచ్చిన తరువాత జాగ్రత్తలు తీసుకోవడం కంటే...రాకుండా చేసుకోవడం మన చేతిలో పనే!

అందరూ హాయిగా...ఆనందగా ఉండాలని కోరుకుంటూ...

-రాము.పి
(ఎడిటర్)

Smile in Every Page... Satisfaction in Every Smile

అట్టహాసిని: రిచాగంగోపాధ్యాయ

కార్టూన్లు

మల్లిక్	6,7
జయదేవ్	5
చంద్ర	8,12,17,28,32,38,44
ఏవీయమ్	9
గోపాలకృష్ణ	39(4)
రాంమోహన్	15(4),17
శేఖర్	28,33
రావెళ్ళ	18,31,37
వడ్డేపల్లి వెంకటేష్	8,19,35
హరి	14
కాశ్యప్	13,19,41,44
వర్చస్వి	29,38
హరగోపాల్	2
భువన్	42(3)
చక్రవర్తి	20(3)
నాగ్రాజ్	12,31,45
జి.ఎస్.ఆర్	18,37
అరుణ్	46(4)
నాగిశెట్టి	32
కళాధర్	33
కందికట్ల	13,29,35,36,41
బీవీ	36

ఎక్కడ ఏ నవ్వులున్నాయో....

ఆ టాపిక్ ఈ కార్టూన్	జయదేవ్	-5
మల్లిక్కామెడీ కథలు	మల్లిక్	-6
మనవాళ్ళు	ఏవీయమ్	-9
హాస్యచంద్ర-001	కంద్లకుంట శరత్‌చంద్ర	-10
భవిష్యత్‌లో 'ఫేస్‌బుక్' కార్టూనిస్ట్‌లే మిగులుతారా?	హరి	-14
భజన గందరగోళం	రాంమోహన్	-15
అంతా మన మంచికే	సర్వసుద్ధి లోవరాజు	-16
పబ్లిక్ టాక్	చంద్రశేఖర్ త్యాడి	-21
చార్లీచాప్లిన్ ద గ్రేట్	విష్ణుభొట్ల రామకృష్ణ	-22
పెళ్ళిఫొటో	ఎ.విజయలక్ష్మీరాజు	-26
రమ్య... రమేష్... రామ్మూర్తి	భీమరాజు వెంకటరమణ	-30
కృష్ణగాడు పెళ్ళికొడుకాయెనే	నారంశెట్టి ఉమామహేశ్వరరావు	-34
నవ్వుల టపాసులు	గోపాలకృష్ణ	-39
కలుపుకు పోతాం రండి!	జీడిగుంట నరసింహమూర్తి	-40
నవ్వుల జువ్వలు	భువన్	-42
ముద్దుగుమ్మలా... మజాకా!	మంతెన సూర్యనారాయణరాజు	-43
వెర్రినాగన్న	నాగ్రాజ్	-45
టీవీ సీ...రియల్స్	అరుణ్	-46
ఫన్ పంచ్	వడ్లమన్నాటి గంగాధర్	-47
కొంటె ప్రశ్నలు-తుంటరి జవాబులు	డా॥సుదర్శన్	-48

జోక్స్‌జోన్ - లకనం మూర్తి

మన జనాలు ..హరగోపాల్...

క్వైట్ ఫన్!

శబ్దం లేకుండా నిశ్శబ్దాన్ని ఛేదించే నవ్వుల తూటాలకి నెల నెలా బహుమానం

కార్టూన్లు చూసి అందరూ ఆనందిస్తారు!

కొంతమంది అభినందిస్తారు... కొంతమంది సలహాలిస్తారు...

కానీ కొంతమంది 'కార్టూన్ ఇష్టులు' మాత్రం

కార్టూనిస్టులను ప్రోత్సహిస్తారు!

వారిలో శ్రీ సత్యనారాయణగారు

హాస్యానందంలో

క్యాప్షన్‌లెస్ కార్టూన్‌లకు ప్రతినెలా బహుమతులు

అందించేందుకు ముందుకొచ్చారు

మొదటి బహుమతి- **రూ.500/-లు**

రెండవ బహుమతి- **రూ.300/-లు**

మూడవ బహుమతి- **రూ.200/-లు**

ప్రతి నెలా 15వ తేదీలోగా
మీ కార్టూన్లు మాకు చేరేలా పంపించండి!

ఈ డిశంబర్ నుంచే ఈ సంబరాలు!

మీ కార్టూన్లు ఈ మెయిల్ కి మెయిల్ కూడా చేయవచ్చు- quitefun.hasyanandam@gmail.com

గమనిక: నిబంధనలు మీకు తెలియనివి కావు...
వాటిని అమలు చేస్తూ మీ రాతలేని గీతలతో వాతలు పెట్టండి మరి!



అక్టోబర్ ముఖచిత్రం బాగుంది...హా...య్...సానందంగా బాగుంది. వివాహాలు విఫలం కావడానికి గృహహింస చట్టాలు కూడా కారణం కావడం విచిత్రం. చట్టాలను చుట్టాలుగా భావించాలి కానీ పగ తీర్చుకునే ఆయుధాలుగా వాడుకోవటం వలన కాపురాలు కూలిపోతున్నాయి. 'గోకాల్సినప్పుడు గోక కుండా' బొమ్మ బాగుంది... కథనం బాగుంది... అర్ధాంతరంగా ఆపేసినట్లుంది. పెళ్ళిపంచ్‌లు చాలా చాలా చాలా బాగున్నాయి. మీ టీంకు మీకు దసరా, దీపావళి శుభాకాంక్షలు.

-జి.ఎస్.ఆర్., హైదరాబాద్

మోడ్రన్ పెళ్ళికూతురు పమిట వేసుకోదా? పసిడి వయసులో ఒకరి నొకరు అర్ధం చేసికొన్న పెళ్ళి శాశ్వత పెళ్ళి! చక్కని కథలు... చిక్కని కార్టూన్లతో హాస్యాలు పండాయి. పెళ్ళి సంబరాలు బాగున్నాయి. 60 కార్టూన్లా...హ్హా...హ్హా...హ్హా వెల కట్టలేని మా ఆనందానికి 15 రూపాయలు ఒక లెక్కా! రాముగారూ!!

-వాస్తురామచంద్ర, నెల్లూరు

హాస్యానందం... పెళ్ళిళ్ళస్పెషల్ చాలా స్పెషల్‌గా ఉంది. ఈ సంచికలో ప్రచురించిన కథలు కార్టూన్లు నేటి పరిస్థితులకు అద్దం పట్టాయి. ఇక చివరి పేజీలో గుండు సుదర్శనంగారి జవాబులు మా నవ్వులకి చిరునామా అయిందంటే నమ్మండి. పుస్తకం ఎవరైనా ముందు నుండి తెరుస్తారు. ఈ పేజీ కోసం మేము రివర్స్‌లో హాస్యానందం చదువుతున్నాం. ఈ సంచికలో 'పెళ్ళి పంచ్' సూపర్! రచయితకి మా అభినందనలు **-కె.శ్రీవల్లి, విజయనగరం**

హాస్యానందం మా ఇంటిల్లీపాదికి ప్రియనేస్తమై పోయిందంటే నమ్మండి! ప్రతి పేజీ... ప్రతి కథా... ప్రతి కార్టూన్... మా నవ్వులకి కారణమయ్యాయి. మీ కృషికి మా అభినందనలు. ముందు పేజీల్లో మల్లిక్కామెడీ....చివరి పేజీల్లో సుదర్శనంగారి జవాబులు మన పత్రికకి హైలెట్! ఇలాగే నాలుగుకాలాలపాటు హాస్యానందం నవ్వులపువ్వులు పూయించాలని మా కోరిక.

-కె.భవ్య,హైదరాబాద్

అక్టోబర్2013 పెళ్ళిళ్ళ ప్రత్యేక సంచిక చాలా చాలా బాగుంది. కార్టూన్లే కాకుండా కథలు వేటికవే పెళ్ళిళ్ళలోని వివిధాంశాలని స్పృశిస్తూ చాలా బాగున్నాయి. ముఖ్యంగా 'గోకాల్సినప్పుడు గోకకుండా..." కథ చదివిన తరువాత నేనొక పెళ్ళికి వెళ్ళాను. ఒకాయన ఈ కథలోలాగే ఒకరి తరపున గ్రీట్ చేయడానికి వచ్చి, నన్ను పెళ్ళి కొడుకు తండ్రి ఎవరని అడిగారు. నేను ఆయన్ని చూపించాను. 'ఆర్ యూ ష్యూర్! ఎందుకంటే ఒకాయన నన్ను తన తరపున గ్రీట్ చేసి గిఫ్ట్ అందించమని పంపారు.' అన్నారు. వెంటనే నాకు ఈ కథ గుర్తొచ్చి చాలా నవ్వొచ్చింది. మనం ప్రాక్టికల్‌గా ఎదుర్కొనే ఇబ్బందులు కొన్ని కథల్లో ఉంటే... పెళ్ళి సంబంధాలు చూడ్డంలో ఇబ్బందులు ఇంకొన్ని కథల్లో ఉన్నాయి. మొత్తంగా ఒక మంచి పెళ్ళికి వెళ్ళిన అనుభూతి ఈ సంచిక మిగిల్చింది. మీ కృషికి నా ధన్యవాదాలు. **-పార్నంది వెంకటరామశర్మ, విశాఖపట్టణం**

అక్టోబర్‌సంచికలో ప్రచురించిన 'గోకాల్సినప్పుడు గోకకుండా..." కథ సింప్లీ సూపర్బ్! పెళ్ళి ఏదో, నిశ్చితార్ధమేదో తెలియకుండా జరుపుకుంటున్న ఫంక్షన్లకి ఇది మంచి సెటైర్! నిశ్చితార్ధంలోనే గోకేసుకుంటుంటే... ఇక భవిష్యత్తులో 'గోకుడు' ఏస్థాయిలో ఉంటుందో అన్న రచయిత మనోభావంకు మా అభినందనలు. మీరు పత్రిక తీర్చిదిద్దుతున్న తీరు మీ ఇంటరెస్ట్‌ని ప్రతిఫలింప జేస్తోంది. ఒక సంచికలో 60 కార్టూన్లు తెలుగు పత్రికల్లోనే ఓ రికార్డ్!

-ఆర్.పురుషోత్తమ్, రాజమండ్రి

ఆ టాపిక్! -ఈ కార్టూన్

Jayadev

ఆ అమ్మాయి బి.ఇ.ఐటీ, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, ఆ అబ్బాయి ఇంజనీరే, బి.ఇ.మెక్!

ఇద్దరూ ఆన్‌లైన్లో చాలా ప్రేమించుకున్నారు. తమ స్వంత విషయాలు ఎన్నో పంచుకున్నారు. పెళ్ళి చేసుకోవడానికి తీర్మానించుకున్నారు.

అమ్మాయికి తల్లి వుంది. విడో! గ్రామంలో భర్త వదిలిపెట్టిన పెంకుటింట్లో వుంటుంది.

అమ్మాయి తల్లికి నచ్చ చెప్పింది. ఇల్లమ్మేసి వచ్చేస్తే ఆ డబ్బుతో సిటీలో ఫ్లాటుకొనుక్కుని తనతో పాటే వుండచ్చు అని. సరే పిల్లతో సెటిల్ అయిపోదామని తల్లి ఇల్లమ్మేసి అమ్మాయి దగ్గరకొచ్చేసింది.

అబ్బాయిదీ ఇదే ప్లాన్. ముసలి తల్లిదండ్రులని పొలం, ఇల్లూ అమ్మేసి డబ్బుల్తో తన దగ్గరకు వచ్చేయమన్నాడు.

అమ్మాయి, అబ్బాయి రిజిష్టర్ ఆఫీస్‌లో పెళ్ళి చేసుకున్నారు. వున్న డబ్బుతో త్రీ బెడ్ రూం ఫ్లాట్ కొనుక్కున్నారు. మరికొంత డబ్బు కావలిస్తే లోన్లు తెచ్చుకున్నారు. కారు కొనుక్కున్నారు. ఇంట్లో అమ్మాయి తల్లి... అబ్బాయి తల్లిదండ్రులు వేర్వేరు రూముల్లో సెటిల్ అయ్యారు.

అమ్మాయి అబ్బాయి హాయిగా హనీమూన్‌లు తిరిగారు. విలాసంగా ఖర్చులు పెట్టారు.

ఐదేళ వాళ్ళ అన్యోన్య దాంపత్యానికి ఫలితంగా ఒక బాబూ... పాప పుట్టారు.

ఖర్చులు పెరిగాయి... ఇద్దరికీ పెద్ద జీతాలయినా ఇంటి బిల్లులకి, కారుపెట్రోలకి, పార్టీ ఖర్చులకి చాలడం లేదు. అమ్మాయి అబ్బాయి 'స్ట్రెస్సు'లో పడ్డారు.... ఇంట్లో పెద్దవాళ్ళు భారమయ్యారు. ఇంట్లో 'ఫ్రీ స్పేష్' వుంటే 'స్ట్రెస్సు' తగ్గుతుందనుకున్నారు.

ఒక నిర్ణయం తీసుకున్నారు. అమ్మాయి తల్లిని, అబ్బాయి తలిదండ్రులనీ ఓల్డేజి హోంకి పంపించి, ఊపిరి పీల్చుకోవాలనుకున్నారు. అంత పనీ చేశారు.

ముసలివాళ్ళు మారు మాట్లాడక మనవడూ మనవరాల్ని వదల్లేక, వదలిపెట్టి ఓల్డేజీహోమ్‌కి అనాధల్లా వెళ్ళిపోయారు.

ఇంట్లో ఇప్పుడు 'ఫ్రీ స్పేస్' ఏర్పడింది. ఐనా అమ్మాయికి అబ్బాయికి ఊపిరాడ్డం లేదు.

అమ్మాయి పొద్దున్నే కిచెన్ పనులు చేసి పిల్లాడ్ని స్కూల్‌కి రడీ చేసి, పాపని కేర్ సెంటర్‌కి తరలించి... తను ఆఫీసుకి రడీ అవాలి.

అబ్బాయి రాత్రుళ్ళు లేటుగానిద్ర పోతాడు గనుక పొద్దున లేటుగా లేచి ఖాళీ ఇంటికి తాళం వేసి ఆఫీసుకు పోతాడు. సాయంత్రం ఆదరాబాదరాగా ఆఫీసునుంచి పరుగెత్తి, పిల్లాడ్ని స్కూల్ నుంచి లాగి... కార్లో పడేసి ఇంటికొచ్చి చేర్తాడు. ఆఫీసు పని బోలేడంతా ఇంటికి తెచ్చి కంప్యూటర్ ముందు కూర్చుంటాడు. అమ్మాయి ఆఫీసులో పర్మిషన్ మీద సాయంత్రం కేర్ సెంటర్‌కెళ్ళి పిల్లని తెచ్చుకొని ఇంటికి చేర్చి... తిరిగి ఆఫీస్‌కి పరుగెడుతుంది. రాత్రి ఏ ఎనిమిదికో...పదికో ఇంటికొస్తుంది.

ఆ ఇద్దరి మధ్య పిల్లలు నలుగుతున్నారు...

ఆ పిల్లల మధ్య అమ్మాయి అబ్బాయి జుట్లు పీక్కొంటున్నారు.



ప్రముఖ కార్టూనిస్ట్ వాగ్దేవి ఈ మధ్య రెండు అద్భుతమైన కార్టూన్లు గీశారు. ఒకటి 'ఓల్డేజీ హోం' మీద, రెండవది-'కేర్ సెంటర్' మీద. సూపర్ ఐడియాలు! నేటి ఫాస్ట్‌లైఫ్ ఫ్యామిలీస్‌లో రెండు పెద్ద ఇష్యూలే!

ఈ టాపిక్స్ మీద మన కార్టూనిస్ట్‌లు ఐడియాలు సృష్టించాలి! సమాజానికి ఒక గట్టి సందేశం అందించాలి!

"అంటే... నేను... పెళ్ళి చేస్కుంటే కోటీశ్వరుణ్ణి అవుతానండి! మరి ఆ తర్వాత లైఫ్ గురించి చెప్పండి సిద్ధాంతిగారు" ఆత్రుతగా అడిగాడు మల్లేష్, జ్యోతిష్య శాస్త్రిగార్ని.

"పెళ్ళైన తర్వాత మగాడేమై పోతాడో అనే విషయం ఈ శాస్త్రాల్లో వుండవు నాయనా... ఆడవారి కర్మ సిద్ధాంతం ప్రకారం జరుగుతుంది!" చెప్పి ఉర్కొన్నారు శాస్త్రివారు.

మల్లిక్ కామెడీ కథలు

అల్లుడుగార్కి దీపావళి బహుమతి

"పోస్ట్...!" గుమ్మంలోంచి అరిచాడు పోస్టు మెన్.

ఆనందరావు పోస్టుమెన్ చేతిలోంచి కవరం దుకుని చింపి ఉత్తరం చదివాడు.

ప్రియమైన అల్లుడుగారికి,

ఇచ్చట అంతా క్షేమం. అచ్చట మీరంతా క్షేమమని తలుస్తాను. వచ్చేవారం దీపావళి పండుగ వస్తుందని మీకు తెలుసు. మీ పెళ్ళ యిన తరువాత ఇదే మొదటి దీపావళి పండగ కాబట్టి మీరు, అమ్మాయి మా ఇంటికి రావల సిందిగా కోరుతున్నాం. మీకు పెళ్ళయిన తరు వాత మొదటి సంక్రాంతి పండక్కి వచ్చారు. మొదటి ఉగాది పండక్కి వచ్చారు. మొదటి దసరా పండక్కి వచ్చారు.... అలాగే మొదటి దీపావళి పండక్కి ఎలాగూ వస్తారని తెల్సి మీరు రాకముందే మేమే రమ్మని రాస్తే కనీసం మేము రమ్మంటేనే మీరు వచ్చారనే ఆత్మతృప్త యినా మీకు మిగుల్తుందని ఇలా ఆహ్వానిస్తూ రాస్తున్నాం. మీకేమైనా అర్జంటు పనులుంటే రాకపోయినా మరేం ఫర్వాలేదు. మేము ఏమీ అనుకోము. ఆ మాత్రం మీ బాధని అర్థం చేసుకోపోతే ఎలా?... అమ్మాయిని అడిగామని చెప్పండి. ఇక్కడి అందరూ మిమ్మల్ని అడిగి నట్లు చెప్పమన్నారు. ఉంటాను బాబు

ఇట్లు
అశ్రునయనాలతో
మీ బీద మాంగారు

ఉత్తరం చదివిన ఆనందరావు ఆనందంతో కెవ్వుమని అరిచాడు.

అతని భార్య సరస్వతి కూడా సంతోషంతో కెవ్వుమని అరిచింది.

"నేనైతే కొత్తల్లుడిని కాబట్టి పండగ బహు మతిగా నాకేమైనా ఇస్తారని కెవ్వుమని అరి చాను. నువ్వెందుకు అలా అరిచావ్?" ఆనంద రావు సరస్వతిని అడిగాడు.

"మరి పుట్టింటికి వెళ్తున్నానంటే నాకానం దంగా ఉండదూ? అందుకే నేనట్టా అరిచా."

"కెవ్వు..." పోస్టుమెన్ గూబపగిలేలా ఇంకా గట్టిగా అరిచాడు.

ఆనందరావు, సరస్వతి ఉలిక్కిపడి కింద పడ్డారు.

"నువ్వెందుకంత చేటున అరిచావ్?.... మా ఆనందమే నీకానందమా!" కిందనుండి లేచి బట్టలకంటిన దుమ్ము దులుపుకుంటూ చిర్రు వ్వుతో పోస్టుమెన్‌ని అడిగాడు ఆనందరావు.

"మీ ఆనందం నాకానందం ఎందుకౌ తుందది?... మాంగారి ఇంటినుండి మీరు దోచుకొచ్చేదాంట్లో నాకేమైనా వాటా ఇస్తు న్నారా ఏమైనానా?" మొహం చిట్లిస్తూ అన్నా డు పోస్టుమెన్.

"మరెందుకట్టా మమ్మల్ని కిందపడేశావ్?"

పోస్టుమెన్ తలొంచుకుని సిగ్గుపడ్డాడు.

"మరేమో నేను మీకంటె కొత్తల్లుడిని!... నా పెళ్ళి పోయిన వారంలోనే అయ్యింది. మీకు ఇది మొట్టమొదటి దీపావళి పండగైతే నాకు ఇదే మొదటి పండగ.... అంచేత నాకు మా మాంగారు మీ కంటె మాంచి బహుమతు లు ముట్టజెప్తారు! కెవ్వ్వ్వ్..." మరోసారి సంతోషంతో కేకేసి వెళ్ళిపోయాడు పోస్టుమెన్.

ఆ కేకకి మరోసారి ఉలిక్కిపడి దబ్బున కింద పడ్డాడు ఆనందరావు.

"చూశారా?... వాడి సంతోషం గమనించే నేనిందాక పడినప్పట్నుండీ లేవకుండా ఇలానే కింద కూర్చున్నా మళ్ళీ పడాల్సి వస్తుందని... మీలాంటి తెలివితక్కువ వాళ్ళకిచ్చి మా అమ్మా నాన్నలు నా గొంతు కోశారు." కళ్ళు తుడుచు కుంది సరస్వతి.

దీపావళికి రెండ్రోజుల ముందు భార్యని తీసుకుని మాంగారు పరబ్రహ్మం ఇంటికి బయలుదేరాడు ఆనందరావు.

వరండాలో కూర్చుని ఉన్న పరబ్రహ్మానికి అల్లుడుని చూడగానే మొహం పాలిపోయింది.

"ఏంటండీ మాంగారూ... నన్ను చూడగానే మొహం అట్టా పాలిపోయింది?... ఆ??..." కొంటెగా అడిగాడు ఆనందరావు మాంగార్ని.

"అబ్బే! అది మొహం పాలిపోవడం కాదులే అల్లుడూ... మొహానికి పౌడర్ కాస్తెక్కువ పూస్కున్నానులే..." తొట్రుపాటుపడుతూ జవా బిచ్చి లోపలికి తొంగి చూస్తూ-

"ఏమేవ్.. అమ్మాయి, అల్లుడు వచ్చారుగానీ



అక్షరాలతో, గీతలతో గిలిగింతలు పెట్టి నవ్విస్తున్న
మన కామెడీకింగ్ మల్లిక్ ఇప్పుడు యాక్షన్‌తో తెగ
నవ్వించేస్తున్నారు తెలుసా!
నవ్వేయాలని ఆత్రంగా ఉంది కదా?
అయితే... ఇంటర్‌నెట్‌లో
www.youtube.com
క్లిక్ చేసి... తర్వాత సెర్చ్‌లో
Mallik Comedy Show అనికొట్టండి!
అంతే!... మీ నవ్వులకు అంతే ఉండదు!

"డాళింగ్...!
మనప్రేమకి గుర్తుగా ఈ
మోటరు బైక్‌ని కొన్నావా...
ఏం పెట్టి కొన్నావ్?..."
అడిగింది శాంత, విజయ్‌ని.
"మా మాంగారిచ్చిన కట్నంతో..."
ఠక్కున చెప్పి నాలిక్కరచు
కున్నాడు విజయ్.

ఇలా వస్తావ్." అని అరిచాడు.

లోపల్నుండి ఆనందరావు అత్తగారు ఆండాళ్ళమ్మ హడావిడిగా వచ్చింది.

అల్లుడ్ని చూడగానే ఆవిడ గుడ్లనీరు కక్కుకుంది. –"బాగున్నారా అల్లుడుగారూ?" అని ప్రశ్నించి నోట్లో కొంగు దోపుకుని దుఃఖాన్ని ఆపుకుంది.

"బాగానే ఉన్నాను... మీరు బాగున్నారా?"

"ఇప్పటిదాకా బాగానే ఉన్నాం అల్లుడూ..." పరబ్రహ్మం కండువాతో కళ్ళు తుడుచుకుంటూ అన్నాడు.

ఆండాళ్ళమ్మ కుమిలిపోయింది.

ఆనందరావు మరదలు కమల బావగార్కి కాళ్ళు కడుక్కోడానికి నీళ్ళిచ్చింది.

కాళ్ళు కడుక్కుని మాంగారి వైపు తిరిగి–

"అవునూ! ఉత్తరంలో ఏంటి ఇట్లు, నీ బీద మాంగారు అని సంతకం చేశారు... ఓహో... ఏదో గూడుపుఠాణి చేస్తున్నట్లున్నారే... అవేం నా దగ్గర చెల్లవ్..." అన్నాడు ఆనందరావు అల్లుడు దర్జాతో.

"ఉహుఁ హు..." నోటికి చీరకొంగు ఇంకా దోపేస్కుంటూ కుమిలిపోయింది ఆండాళ్ళమ్మ.

ఇంతలో మరిది శీనుగాడు పరిగెత్తుకుంటూ వచ్చాడు.

"బావా! బావా... ఊర్నుండి నాకోసం ఏం తెచ్చావ్?..." అని సంబరంగా అడిగాడు.

ఆనందరావు ఆశ్చర్యంగా చూశాడు.

"ఓర్నీ! భలేవాడివే... నేను నీకోసం ఏమైనా తేవాలా? ఇంతకీ ఈ ఇంటి అల్లుడ్ని నేనా? లేకపోతే నా ఇంటికి అల్లుడివి నువ్వా?... ముందు నాకోసం ఏమేం కొన్నారో మీ నాన్న నడుగు.. హిహిహి..." హుషారుగా అన్నాడు.

"హు...హు..." చీరని మరింత నోట్లోకి దోపుకుంటూ కుమిలిపోయింది ఆండాళ్ళమ్మ.

"అమ్మా.. నువ్వు చీరంతా నోట్లోకి దోపేస్కున్నావే..." కంగారుగా అంది సరస్వతి.

ఆండాళ్ళమ్మ ఓసారి తనవంక చూస్కుని కాస్సేపు సిగ్గుతో చచ్చిపోయి మళ్ళీ బతికి లోపలికి పరుగెత్తి చీర కట్టుకుంది.

ఆ రెండురోజులూ ఆనందరావు మాంగారూ, అత్తగారూ ఇంట్లోని ఇబ్బందులు గురించి కొన్ని అల్లుడుతోనూ, కొన్ని వాళ్ళిద్దరూ అల్లుడికి వినబడేలా మాట్లాడుకున్నారు.

కానీ ఆనందరావు ఏమాత్రం కరగలేదు.

దీపావళి రోజు ఉదయం అల్లుడికి కాఫీ అందిస్తూ అంది ఆండాళ్ళమ్మ.

"చూడు నాయనా.. ఈ చీర చూశావా అన్నీ అతుకులే... పండగపూట కట్టుకుందామంటే



ఓ మాంచి చీర లేదు... ఏం చేస్తాం నాయనా అంతా నా ఖర్మ..."

అపుడే అక్కడికి వచ్చిన పరబ్రహ్మాం భార్య మాటలు విని భగ్గున మండిపడ్డాడు.

"చీరలు లేకపోవడం ఏమిటి?.." దీపావళి పండక్కి నీకు వెయ్యి రూపాయలు పెట్టి కొత్త చీర కొన్నానే! అదేం చేశావ్! కొంపతీసి దాన్ని స్టీలుసామాన్లవాడికేసేశావా?"

ఆండాళ్ళమ్మ నెత్తి కొట్టుకుంది.

"మీ తెలివి తెల్లారినట్టే ఉంది...ఎక్కడి మట్టి బుర్ర దొరికిందండీ నాకూ... మీరు నాకు చీరెక్కడ కొన్నారు? ఎంత ఇబ్బందితో చస్తున్నాం మనం?" అంటూ అల్లుడిని చూపించి కన్నుకొట్టి నాలుక పక్కలకి ఆడించింది.

పరబ్రహ్మాం నెత్తిమీద తకీమని ఒకసారి మొట్టికాయ్ వేస్కుని నాలుక కొరుక్కున్నాడు.

"అవును కదూ.. హిహిహి... మొన్న నీకు వెయ్యి రూపాయలు పెట్టి చీరకొన్నట్టు కలొచ్చింది... నేనింకా నిజంగానే నీకు చీర కొన్నానని అనుకుంటున్నాను... అంత డబ్బు మనకెక్కడిదీ... మనకెంత ఇబ్బందో..." అన్నాడు.

"ఊఁ...ఊ... మీరు కన్నుకొట్టడం నాలిక ఊపడం అన్నీ చూశాను... అవేం నా దగ్గర చెల్లవుగానీ నేను మంచం ఎక్కుతాను" కుర్చీలోంచి లేస్తూ అన్నాడు ఆనందరావు.

"ఎందుకు నాయనా.. ఇప్పుడేగా నిద్రలేచి మొహం కదుక్కుని స్నానం చేశావ్?" ఆశ్చర్యంగా అడిగింది.

"ఇపుడు మళ్ళీ నిద్రపోడానికి కాదు. అలగడానికి. అలకపాన్పు ఎక్కుతున్నానన్న మాట!! నా అలక తీర్చడానికి నేనేదడిగితే మీరది ఇవ్వాలన్నమాట"

"ఉహుహుహు..." చీర నోట్లో దోపుకో సాగింది ఆండాళ్ళమ్మ.

ఆనందరావు అలకపాన్పు ఎక్కాడు కొత్త అల్లుడిలా. ఎవరూ పట్టించుకోలేదు.

"మీరిలా పట్టించుకోపోతే నేను చాలా పెద్ద కోరిక కోరి మీకు పనిష్మెంటివ్వాల్సి వస్తుంది?"

మంచంమీంచి గావుకేక పెట్టాడు.

ఇది మరీ డేంజర్‌లా ఉందే అనుకుని భయపడి పరుగున అతని దగ్గరకి వెళ్ళి ఏం కావాలని అడిగారు అత్తగారూ, మాంగారూ.

"నాకు ఉంగరం కావాలి!" అన్నాడు.

"ఉంగరం కావాలి... అంతేకదూ?" సూటిగా అడిగాడు పరబ్రహ్మాం.

"అవును"

"మళ్ళీ మేం ఉంగరం పెట్టాక నేను ఇదేం అడగలేదు అనకూడదు"

"ఎందుకంటానూ... హాయిగా తీస్కుంటా" అన్నాడు ఆనందరావు.

పండగైపోయింది. ఆనందరావు, సరస్వతి ఊరికి బయల్దేరడానికి సిద్ధంగా ఉన్నారు.

"ఇదిగో అల్లుడూ ఉంగరం?" వేలికి తొడుగుతూ అన్నాడు పరబ్రహ్మాం.

ఉంగరం చూసి.... ఆనందరావు కెవ్వుమన్నాడు.

"ఏంటిది?"

"నువ్వు ఉంగరం కావాలని అన్నావుగానీ బంగారపు ఉంగరం అన్లేదు కదా అల్లుడు. దీంతో నీ మొదటి పండగలన్నీ అయిపోయాయి. ఇహ నీకు పండగలకు ఆతే మర్యాద చెయ్యక్కర్లేదు"

ఆనందరావు 'బేర్'మన్నాడు.

మనవాళ్ళు

ఏవిఎమ్


రాణీ! విందు భోజనానికి నేను రాలేను... నువ్వు పిల్లల్ని తీసుకుని వెళ్ళు!
అడ్రసు చెప్పండి వెళ్తాం!
1
2
మన ఇంటి నుండి సరాసరిగా వెళ్ళి రైట్ తిరగండి.. లెఫ్ట్ లోకి వెళ్ళొద్దు.. అక్కడ అరుగులపై బేవార్స్ గుంపు వుంది!
ఓకే.. తర్వాత!?
రైట్ కి తిరిగి తిన్నగా నాలుగు అడుగులు వేస్తే..! సినిమాహాలు సెంటర్.. అక్కడ గొలుసు దొంగలుంటారు జాగ్రత్త!!
ఊ... సరే...
3
4
ఆ హాలు పక్కనే బార్ వుంది.. బార్ కి కుడి వైపు సందులోనే కళ్యాణ మండపం.. ఆ బార్ కి లెఫ్ట్ వైపు వెళ్ళకు.. అక్కడ తాగితందనాలాడే జనం.. వాళ్ళకి ఆడ.. మగ తేడా లేదు.. అందర్నీ రేప్ చేస్తారు..!!
బార్ కుడి వైపు సందు చివరలో వుంది కళ్యాణ మండపం...! భోజనాల టైమైంది....!! పదండి.... పదండి.... త్వరగా...!!
AVM
5

కండ్లకుంట శరత్‌చంద్ర

హాస్యచంద్ర 001

"ఇండియాలో ధర ఎంతో తెలీదు. అసలు ఎంతకు అమ్ముతారో, ఎక్కడ అమ్ముతారో తెలిస్తే... విదేశాల నుండి షిప్పులో ఎందుకు తెస్తాను?"

"ఇంతకూ ఏ దేశంలో కొనుక్కొచ్చారు?" అడిగాడు హాస్యచంద్ర.

"సోమాలియాలో కొన్నాను. మన కరెన్సీలో అక్కడ రెండువేల రూపాయలు!"

"అదేమిటో చెబితో... ఇండియాలో ఎక్కడ దొరుకుతుందో చెప్తాను".

"అక్కర్లేదు నాకు అదే కావాలి. కొన్ని దేశాల చరిత్రను అది మార్చేసింది. దాన్ని కనుక్కోక పోయుంటే గత అరవై ఏళ్ళలో చరిత్ర వేరేలా ఉండేది."

" .... "

"అది నీళ్ళలోనూ, అడవుల్లోనూ, బురద లోనూ విజయవంతంగా పనిచేస్తుంది. దయ చేసి కనుక్కుని నాకు అప్పగించండి. మీకు పాతికవేలు ఇస్తాను" దీనంగా అన్నాడు రివట.

హాస్యచంద్ర రెండు నిమిషాలు కళ్ళు మూసు కుని ఆలోచించి చిరునవ్వుతో అన్నాడు.

"మీరు పోగొట్టుకున్న వస్తువు-1947లో తయారైంది, నిమిషానికి ఆరువందల సార్లు హలో చెబుతుంది... నీళ్ళలోనూ, బురదలోనూ పనిచేస్తుంది... ఇండియాలో ఎంతకు అమ్ము తారో ఎక్కడ అమ్ముతారో తెలీదు ... సోమాలి యాలో రెండు వేల రూపాయలకు కొనుక్కొ చ్చారు... నాలుగున్నరకిలోలు ఉంటుంది ... ఇరవయ్యవ శతాబ్దపు ఆవిష్కరణ. దాని వన్నె తగ్గలేదు సరికదా పెరుగుతోంది. నల్లగా నిగ నిగలాడుతుంది. గ్యాస్‌తో పనిచేస్తుంది... అది లేకపోతే చరిత్ర మరోలా ఉండేది... అంతేగా! అదేమిటో అర్థమయ్యింది".

"ఆ! అర్థమైందా? ఏంటది?" రాము, రమ్య అడిగారు.

"ఏ.కే. 47!!" అన్నాడు హాస్యచంద్ర.

"కరెక్టు!" అన్నాడు రివట.

రాము, రమ్య మొహామొహాలు చూసుకు న్నారు.

"తమరి పేరేంటి?" అడిగాడు హాస్యచంద్ర.

"పి.రామశర్మ, 1-7-357/ఎ/3, చిక్కడ పల్లి, హైదరాబాద్!" పేరూ... అడక్కుండానే అడ్రసూ చెప్పాడు.

"కూష్మాండశర్మా ఎవరు?"

"నా పెళ్ళి కుదిర్చి, నాకో గుదిబండను తగి లించిన పెళ్ళిళ్ళ పేరయ్య".

"ఓహ్! అతడిని కైలాసానికి పంపించాలను కుంటున్నారా?"

"కాదు. సంయమని నగరానికి".

"అదెక్కడుంది?" అడిగింది రమ్య.

"హవ్వ! సంయమని తెలీదు. మీరేం డిటె క్టివ్‌లు?"

"ఏ దేశంలో ఉంది?" రాము అడిగాడు.

"దేశంలో కాదు. ఆకాశంలో.... ఇంద్రుని పట్టణం అమరావతి, విష్ణువుదివైకుంఠం, శివు నిది కైలాసం, యమునిది సంయమని! అంటే నరకం! నాకో గయ్యాళి గంపను తగిలించిన ఆ పుండాకోర్‌ని ఏ.కె. 47తో చంపుతా."

రాము, రమ్య, హాస్యచంద్ర మొహామొహాలు చూసుకున్నారు.

"మీ పెళ్ళయి ఎన్నేళ్ళయింది?

"పదేళ్ళు".

"పిల్లలు లేరా?"

"ఏడుగురు పిల్లలున్నారు".

"ఓహో..." రాము, రమ్య హాస్యచంద్ర ఒకేసారి అన్నారు.

"పెళ్ళయ్యాక ఇహ తప్పదు కాబట్టి పిల్లల్ని కన్నాను. కన్నాను కాబట్టి పెంచుతున్నా. పిల్ల లున్నారు కాబట్టి ... నా భార్య వదిలేయలేను. దాని గయ్యాళితనం భరించలేక ఛస్తున్నాను.

జరిగిన కథ: హాస్యచంద్ర ఓ ప్రైవేట్ డిటెక్టివ్. ఒక పెద్ద షాపింగ్ కాంప్లెక్స్‌లో భార్య తప్పిపోతే కంగారు పడుతున్న ఒకతనికి మాస్టర్‌ప్లాన్ వేసి అతని భార్య అక్కడికి చేరుకునేట్లు చేస్తాడు హాస్యచంద్ర. ఈ సంఘటన చూసిన చాలామంది హాస్యచంద్ర ఫోన్ నెంబరు తీసుకుంటారు. ప్రహేళికారావు- తన కూతురు వెంట ప్రేమిస్తున్నామంటూ ఎవరైనా పడుతున్నారా కనిపెట్టమని హాస్యచంద్రకు ఫోన్ చేస్తాడు. ఆ కుర్రాల లిస్ట్ తీసుకొచ్చి ప్రహేళికా రావుకిస్తాడు హాస్యచంద్ర. ఆ కుర్రాలను పిలిపించి వారందరిచేత తన ఇంట్లో నానా రకాల చాకిరి చేయిస్తాడు. -ఇక చదవండి

దీనికంతటికీ కారణం ... ఆ కూష్మాండశర్మే! వాడిని సంయమనానికి పంపితే నాకు కాస్త మనశ్శాంతిగా ఉంటుంది".

"మీ భార్య గయ్యాళి అంటున్నారు... ఆమె ఏంచేస్తుంది?" రాము అడిగాడు.

"అవన్నీ ఫ్యామిలీలో మాటర్స్ మీకు అనవసరం" అన్నాడు. తలకు కట్టిన బొప్పిని తడుముకుంటూ.

"అది సరే! హత్య చెయ్యడం నేరం కదా... అందులోనూ ఏ.కే.47ను దగ్గర ఉంచుకోవడం మరో నేరం" అన్నాడు హాస్యచంద్ర కూల్‌గా.

"అవన్నీ నాకు తెలుసు. తప్పక ఆ నేరాలు చేస్తాను. పాతికవేలు తీసుకుని, నా ఏ.కే.47 తెచ్చివ్వండి".

ముగ్గురూ మొహమొహాలు చూసుకున్నారు.

రివట పైకి లేచి "ఆ వస్తువుని మా ఇంటి బీరువాలో దాచుంచారు. ఇంట్లో ఆల్సేషియన్ కుక్క ఉంది. అయినా అదెలా పోయిందో అర్థం కావడం లేదు. సాధ్యమైనంత త్వరగా వెతికివ్వండి. మీకిస్తానన్న పాతికవేలలో ఇది అడ్వాన్స్" అనేసి హాస్యచంద్ర చేతిలో డబ్బున్న కవర్‌ను ఉంచి భుజాలెగరేస్తూ అక్కడ్నించి వెళ్ళిపోయాడు.

"ఇంతకూ నీకు సంబంధించిన సీక్రెట్ ఏమిటి?" అడిగాడు రాము.

"మనిషన్నాక వంద సీక్రెట్లు వుంటాయి. అందులో ఏ సీక్రెట్టో ఎవడికి తెలుసు" అన్నాడు హాస్యచంద్ర తన చేతుల్లో వున్న కవర్‌ను చింపి అందులో డబ్బును బయటకి లాగుతూ.

హాస్యానందం జోక్సు జోక్స్

సంధ్య సూట్‌కేస్ తో ఇంటి కొచ్చింది-"ఏమ్మా ఒక్కదానవే వచ్చేసావ్! అల్లుడు గారేరి?" అడిగింది తల్లి లత, కూతుర్ని.

"ఆయన నా అనుభవాన్ని సంకించారమ్మ... విడాకులడుగుదామని వచ్చేసానమ్మ" అంది సంధ్య ఉక్రోషంగా.

"ఏమన్నారమ్మ నిన్ను" అడిగింది తల్లి.

"మంచి కూరని వండలేనిదానివి... మంచి చీరని షాపింగ్ చేసి ఎలా కొనగలవు. అని నన్ను హీనంగా చూస్తూ అన్నారమ్మా" చెప్పి ఏడ్చేసింది కూతురు సంధ్య.

"సారీ... మేము అలాంటివి వెతకం" అన్నాడు హాస్యచంద్ర.

"తప్పదు. వెతికివ్వాల్సిందే!"

"వెతక్కపోతే... మమ్మల్ని చంపేస్తావా ఏంటి?!" అడిగాడు రాము.

"చంపను. ఈ హాస్యచంద్రకు సంబంధించిన ఓ ముఖ్యమైన సీక్రెట్... ఇతను ప్రేమించే అమ్మాయి ... అదే సమతకు చెప్తాను. అంతే! ఆమె ఇతగాడిని వదిలేస్తుంది" నెమ్మదిగా రివటలా ఉన్న పి. రామశర్మ అన్నాడు.

ముగ్గురూ మళ్ళీ మొహమొహాలు చూసుకున్నారు. అందులో నుండి పదిరూపాయల నోటు, ఓ కాగితం వచ్చాయి.

'మిగిలిన 24,990 రూపాయలు ఆ వస్తువుని వెతికి తెచ్చాక ఇస్తాను' అని రాసుంది.

✦✦✦

"ఇదన్యాయం! అక్రమం మాకు ఇన్ని టెస్టులు పెట్టి మాలో ఎవర్నీ సెలక్టు చేయకుండా అందరినీ రిజక్టు చేస్తారా?!" ఇంచుమించు ఇదే అర్థం వచ్చేలా డబ్బారెడ్డి, బైకు బాషా, కంప్యూటర్ కామేశం అరిచారు.

ప్రహేళికరావు, ఆయన భార్య సురభి హరిద్వార్, హృషీకేష్ అడవుల్లో తపస్సు చేసుకొనే స్వామీజీల్లా చిద్విలాసంగా నవ్వారు.

"పేపర్లు నిష్పాక్షికంగానూ... నిర్బంధ్యం

గానూ దిద్దాము. మీ ముగ్గురూ సరైన సమాధానాలు రాయలేదు. అందుకే ఎవరినీ నా అల్లుడుగా సెలక్టు చేయలేదు" అన్నాడు ప్రహేళికరావు.

"మేం దీనికి ఒప్పుకోం... మీరు పేపర్లు సరిగ్గా దిద్దలేదు. దీన్ని మేము ముక్తకంఠంతో ఖండిస్తున్నాం" అన్నాడు డబ్బారెడ్డి.

"మీరు ఖండించినా, కత్తిరించినా, తరిగినా, తురిమినా ... మాకు అనవసరం. ఎలక్షన్లలో అయితే పదిమంది బేవార్సు గాళ్ళు నుంచుంటే ఎవడో ఒక బేవార్సుగాడ్ని ఎన్నుకోవాలి. కాబట్టి ఉన్నవాళ్ళలో అతి తక్కువ బేవార్సు పనులు ఎవరు చేశారో వాడిని ఎన్నుకొని ఎక్కువ బేవార్సు పనులు చేయడానికి అవకాశం ఇస్తాం. ఇదేమీ ఎలక్షన్ కాదు. మా అమ్మాయిని ఏ బేవార్సుగాడో పెళ్ళి చేసుకొని దాని జీవితాన్ని బేవార్సు పాలు చేసే అవకాశం మేమివ్వము. అందుకే ప్రాక్టికల్స్ పరీక్షలూ, రాత పరీక్షలూ నిర్వహించాం. అందరూ ఫెయిలయ్యారు. ఇహ మీరు వెడితే మేము టీ తయారు చేసుకొని తాగుతాం!" అంది సురభి.

"మేము రాసిన సమాధానాలు ఏ విధంగా తప్పో నిరూపించండి?!" అడిగాడు కంప్యూటర్ కామేశం.

ప్రహేళికరావు గొంతు సవరించుకొని చెప్పాడు.

"మొదటి ప్రశ్న-రామయ్యకు సీతమ్మ ఏమవుతుంది?

ఎ) భార్య, బి) చెల్లెలు, సి) ప్రేయసి, డి) ఇవేవీ కావు.

ఇది 1 మార్కు ప్రశ్న. దీనికి డబ్బారెడ్డి, 'భార్య' అనీ, బైకుబాషా 'చెల్లెలు' అనీ, కంప్యూటర్ కామేశం 'ప్రేయసి' అని జవాబులు వ్రాశారు.

దీన్ని మీరు ఎలా సమర్థించుకుంటారు? అని అడిగాడు.

"రాముడికి సీత భార్య అవుతుందనీ, సెల్‌ఫోన్ వాడడం చేతకాని పిల్లవాడికి కూడా తెలుసు!" అన్నాడు డబ్బారెడ్డి.

"రామయ్య అంటే రాముడి అయ్య. అంటే దశరథుడు. సీతమ్మ అంటే సీత తల్లి. అంటే... దశరథుడికి సీత తల్లి ఏమవుతుంది? అని మీ ప్రశ్న. అంటే వియ్యపురాలు. అంటే చెల్లెలేగా" బైకు బాషా ముస్లిం అయినా చిన్నప్పుడు బళ్ళో నేర్చుకున్న సమాసాలతో ఆ పదాలను విడదీసి మరీ ఆలోచించాడు.

"చాలామంది పెళ్ళిళ్ళు చేసుకుంటారు. గానీ తమ భార్యలను ప్రేమించరు. కానీ రాముడు అలా కాదు. సీతను ప్రేమించాడు. ఆమె కోసం యుద్ధం చేశాడు. అందుకే ప్రేయసి అని రాశాను. భార్య అని ఏ బేకార్‌గాడైనా చెప్తాడు. ప్రేయసి అని ఆలోచించడం మేధావిత్వం" అన్నాడు కంప్యూటర్ కామేశం.





"ఎందుకే నువ్ మీ ఫామిలీ లాయర్నే పెళ్ళి చేస్కోవాలని తీర్మానించుకున్నావ్" అడిగింది లత, సినీతార శ్రీ సత్యశ్రీని.

"రేపోమాపో తీస్కోబోయే నా విడాకులకి... వేరే లాయర్నెందుకు పెట్టుకోవడం.. ఫీజుదండగని" చెప్పింది శ్రీ సత్యశ్రీ తన పెదవులపై లిప్‌స్టిక్‌ని అద్దుకుంటూ.

అతడలా అనగానే డబ్బారెడ్డి అతని వంక చురచురా చూశాడు.

ప్రహేళికరావు నవ్వి-"ఇవన్నీ తప్పుడు ఆన్సరే. సమాధానం 'డి'. నేనొకవేళ ప్రశ్నను రామాయణంలో రామయ్యకు సీతమ్మ ఏమవుతుంది, అనడిగితే మీరు చెప్పే సమాధానాలు రైటవ్వొచ్చు. కానీ నేనలా అడగలేదే? రామయ్య అంటే ఏ రామయ్య. మా అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ పేరు కూడా రామయ్యే. సీతమ్మ అంటే ఏ సీతమ్మ. మా పెద్దమ్మ పేరు కూడా సీతమ్మే!!" అన్నాడు.

ముగ్గురూ మలేరియా సోకిన కుక్కల్లాగా నోళ్ళు వెళ్ళబెట్టారు.

"రెండవ ప్రశ్న- 'ఇది సింగిల్‌గా వస్తుంది. పందులే గుంపులుగా వస్తాయి. ఏమిటది? ఎ)సింహం, బి)పులి, సి)నాకు తెలీదు, డి) ఇవేవీ కావు. దీనికి అందరూ సింహం అనే రాశారు. ఎందుకు?"అడిగాడు ప్రహేళికరావు.

"నాన్నా పందులే గుంపులుగా వస్తాయి! సింహం సింగిల్‌గా వస్తుంది!!" అన్నాడు డబ్బారెడ్డి.

"నాదీ అదే మాట!" అన్నారు మిగతా ఇద్దరూ ఒకేసారి.

"సినిమాలలో పంచ్ డైలాగుల కోసం ఏవేవో రాస్తారు. కాస్త జువాలజీ తెలిసిన వాడెవడైనా అది తప్పంటాడు. సింహం ఎప్పుడూ సింగిల్‌గా రాదు. సింహాలు గుంపులుగా జీవిస్తాయి. వేటాడటానికి కూడా సింహం సింగిల్‌గా రాదు. కానీ పులి సింగిల్‌గా వేటాడుతుంది. కాబట్టి కరెక్టు ఆన్సర్ 'బి'అర్థమైందనుకుంటా!!" అన్నారు ప్రహేళికరావు.

ముగ్గురూ డెంగ్యూ సోకిన పిల్లుల్లా గిలగిలా గింజుకున్నారు.

మూడవ ప్రశ్న-చీమను ఎలా చంపుతావు? ఇదీ ప్రశ్న. దీనికి మీరేం జవాబు రాశారో చెప్పండి" అడిగాడు ప్రహేళికరావు.

"ఏముంది తొక్కి చంపుతాను."

"నలిపి చంపుతాను".

"చీమల మందేసి చంపుతా!". ముగ్గురూ తాము రాసిన సమాధానాలు చెప్పారు.

ప్రహేళికరావు నవ్వి- "ఇది పదిహేను మార్కుల ప్రశ్న. దీనికి మీరు ఒకే వాక్యంలో సమాధానం రాసారు. అందుకే ముగ్గురుకీ తలా 1మార్కు వేసాను. మీరు చీమను పదిహేను మార్కులు వచ్చేలా చంపాలి.

అశోకుడు ఏమి చేసెను? అని అడిగితే 1 మార్కు ప్రశ్నకు చెట్లు నాటించెను. అని సమాధానం రాస్తాం. అదే పదిహేను మార్కుల ప్రశ్న అయితే... చెట్లు నాటించెను. పాదులు తవ్వించెను. హైవేలు వేయించెను. చలివేంద్రాలు పెట్టించెను, ఇలా రాసుకుంటూ పోతాం. అవునా కాదా!" అన్నాడు ప్రహేళికరావు.

"అది సరే కానీ చీమను చంపడాన్ని 15 మార్కుల కోసం ఎలా రాస్తారు?.." ఎక్కసిక్కంగా అడిగాడు డబ్బారెడ్డి. (సశేషం)

భవిష్యత్‌లో 'ఫేస్‌బుక్' కార్టూనిస్ట్‌లే మిగులుతారా?

గత కొంతకాలంగా నన్ను కొన్ని ప్రశ్నలు దొలుస్తున్నాయి. వాటిని మిగతా కార్టూనిస్ట్‌లతో సైతం పంచుకుంటే బాగుంటుందని రాయడం మొదలెట్టాను.

గ్లోబలైజేషన్‌కాలంలో జరుగుతున్న పరిణామాలను కార్టూనిస్ట్‌లు అబ్జర్వ్ చేసి అంది పుచ్చుకున్నామా?...

ఎన్నడూ లేనంత వేగంగా మారిన తెలుగు వాడి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మార్పులను పట్టుకొని మన కార్టూన్లలో ప్రతిఫలింప చేయగలిగామా?...

మారుతోన్న టెక్నాలజీని... అది మనిషిని బానిసని చేసుకుంటున్న తీరుని గుర్తించి తగిన కార్టూన్లు చిత్రించామా?...

వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు, పథకాలు, రాజకీయ కుట్రలు ప్రజలకు అర్థమయ్యే రీతిలో కార్టూన్ల ద్వారా వివరించగలుగుతున్నామా?...

కేవలం వ్యక్తిగతంగా ఒక జోక్ పేల్చడానికే రాజకీయ కార్టూనిస్ట్‌లు పరిమితమై పోతున్నారా?...

రాజకీయ కార్టూనిస్ట్‌ని కిరాయి గీతగాడిగా ఆయా పత్రికాధిపతులు పరిగణిస్తున్నారా?...

ఇవన్నీ నన్ను దొలుస్తున్న ప్రశ్నలు.

భవిష్యత్‌లో కార్టూనిస్ట్ ఎలా ఉండబోతున్నాడు? తెలుగు సాహిత్య వాసనలు అంటని కార్పోరేట్ కళాశాల పిల్లలు కార్టూన్లు వేస్తారా?

ఒకవేళ అరకొర ఎవరైనా వేసినా రెండు, మూడు ఫేస్‌బుక్ కార్టూన్లకే పరిమితమా?

ఛిద్రమౌతున్న గ్రామీణ జీవితం... నగరీకరణ... పర్యావరణ విధ్వంసం.... పతనమౌతున్న మానవ విలువలు... వీటన్నిటి మీదా సరైనా కార్టూన్లు ఆశించవచ్చా? లేకా వంటింటికే తెలుగు కార్టూనిస్ట్ ఎప్పటిలాగే పరిమితమైపోతాడా?

గత ఇరవై ఏళ్ళుగా కొనసాగిస్తోన్న పాత భావజాలన్నే కొనసాగిస్తూ భేతాళుడ్ని మోసుకుని మౌనంగా ముందుకెళతాడా?



(పత్రికలలో కార్టూనిస్ట్‌గా పని చేసి, కొంత కాలం యానిమేషన్ రంగంలో వుండి ప్రస్తుతం ఫ్రీలాన్స్ కార్టూనిస్ట్‌గా వుండి అనేక పత్రికలకు, సంస్థలకు కార్టూన్లు వేసాక, ప్రస్తుతం పత్రికల, కార్టూనిస్ట్‌ల తీరు చూసాక, కలిగిన అంతర్మధనమిది.

దీనిపై విజ్ఞతతో చర్చిస్తే కొత్త విషయాలకు, భావాలకు, స్వాగతం పలకవచ్చు.

మావో చెప్పినట్లు వేయి పూలు వికసించనీ... లక్ష భావాలు సంఘర్షించనీ....)

-హరి వెంకట్(హరి),

విశాఖపట్టణం, 8466820560


ఇద్దరివీ వేరు వేరు ప్రాంతాలవడంతో.. ఈ న్యూస్ వచ్చినప్పుడల్లా వీళ్ళ పోట్లాట చూడ్లేకున్నాం కదూ..?
జై తెలంగాణా
జై సమైక్యాంధ్ర
NEWS
రాంమోహన్


తల నరుకుతె
కాళ్ళు నరికేస్తా
చేతులు నరుకు
NEW
విధి విధానాల్ని పంచుకున్న గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్(GMO)
రాంమోహన్

'భజన' గందర'గోళం'

పాతికలక్షల కట్నం ఇస్తామన్నా.. విభజన తర్వాత వేరే ప్రాంతం అవుతుందని సంబంధం వద్దన్నాం వదినా..
రాంమోహన్


దయచేసి ఈ ప్రాంతం వారు మాత్రమే ధర్మం చేయండి.
రాంమోహన్

కథ

అంతా మన మంచికే...

సర్వసుద్ధి లోవరాజు
9491153611

“స్వామీజీ తీవ్రమైన ధ్యానంలో ఉన్నట్లున్నారు” అన్నాడు రామారావు తన స్నేహితుడు సుబ్బారావు చెవిలో నెమ్మదిగా.

“ధ్యానంలో ఉన్నాడా లేక నిద్రపోతున్నాడా?” అన్నాడు సుబ్బారావు వెటకారంగా

“తప్పురా! అలా అనకూడదు. కళ్ళుపోతాయి.”

“ఎక్కడికి?” అన్నాడు మళ్ళీ వెటకారంగా నవ్వుతూ.

“ఆపరా! వెధవ జోకులు నువ్వునూ. స్వామీజీలు నిద్రపోరు. పోయినా అది ఆషామాషీ నిద్రో, అల్లాటప్పా నిద్రో కాదు. యోగనిద్రట. నువ్వు కాస్త నోరు మూసుకుని సైలెంట్‌గా ఉండు.” అని నెమ్మదిగా అని రామారావు చేతులు జోడించి, స్వామికి నమస్కరిస్తూ కదలకుండా కూర్చున్నాడు.

రామారావు ప్రక్కనే కూర్చున్న సుబ్బారావుకి చాలా చిరాకుగా ఉంది. సాధారణంగా స్వామీజీలన్నా, బాబాలన్నా సుబ్బారావుకి బోలెడంత అయిష్టం. వాళ్ళమీద కావల్సినన్ని దురభిప్రాయాలున్నాయి. అవి చాలావరకు నిజమే అని చాలామంది స్వామీజీలు అడపా దడపా నిరూపించేస్తున్నారు. అందువల్ల వారి పరిసర ప్రాంతాలకు వెళ్ళడు.

రామారావు పరిస్థితి పూర్తిగా భిన్నం. బాబాలంటే ప్రాణం. రామారావు తన ప్రాణస్నేహితుడవడం వల్ల తనని రమ్మని బలవంతం చేయడం వల్ల సుబ్బారావుకి వెళ్ళక తప్పలేదు.

సుబ్బారావుకి ఏమీ పాలుపోక చుట్టూ చూశాడు. పెద్ద హాలు. చల్లని గాలి. ప్రశాంతమైన వాతావరణం. చాలామంది జనం వరుసగా కూర్చుని గోపాల స్వామి వారు ఎప్పుడు కళ్ళు తెరుస్తారా అని నోరు తెరుచుకుని చూస్తున్నారు. సుబ్బారావు కూడా గోపాలస్వామి వైపు పరీక్షగా చూశాడు.

సన్నని శరీరం, చిన్నగా పెరిగిన గడ్డం. కాషాయ వస్త్రాభరణం, మెడలో రుద్రాక్షల హారం, పద్మాసనంలో కూర్చున్న పరమ యోగిలా ఉన్నాడు. పెదవులపై కన్పించీ కనిపించనట్టి సన్నని, చిన్నది చిరునవ్వుతో బోలెడు తేజస్సుతో వెలిగిపోతున్నాడు.

వారు వెళ్ళి అరగంట అయినా స్వామీజీ కళ్ళు తెరవకపోవడంతో సుబ్బారావు అసహనం ఆంధ్రప్రదేశ్ అప్పులా పెరిగిపోయింది. ఇంక ఆగలేక ముందున్న ఆసామి తొడపై చిన్నగా గిల్లాడు.

“ఏంటీ?” వెనక్కి తిరిగి అన్నాడు ఆసామి.

“ఆయన కళ్ళు ఎప్పుడు తెరుస్తారు?” అడిగాడు సుబ్బారావు.

“మాట్లాడే ముందు”

“ఎప్పుడు మాట్లాడతారు?”

“కళ్ళు తెరిచిన తరువాత” అని సీరియస్‌గా అనేసి మొహం తిప్పేసుకున్నాడు ఆ ఆసామి.

సుబ్బారావు ముఖం మాడిపోయింది.

మాడిన ముఖంతో మాట్లాడకుండా బయ



టకు వెళ్ళిపోదాం అనుకున్నాడు. కానీ వెళ్ళనని రామారావుకి మాట ఇవ్వడం వల్ల వెళ్ళలేక పోయాడు.

"ఈ స్వామి ఎప్పుడు లెగుస్తాడురా దేవుడా!" అనుకున్నాడు. అనుకొని నవ్వుకున్నాడు.

దేవుడిని 'రా' అన్నందుకు కాదు. తనకు దేవుడు మీద నమ్మకం లేకపోయినా 'దేవుడా!' అని దేవుడిని పిలిచినందుకు మళ్లీ మళ్లీ తనలో తానే నవ్వుకున్నాడు.

సుబ్బారావు మొర దేవుడు విన్నాడో లేదో తెలియదు కాని ఒక దోమ మాత్రం పరమ శ్రద్ధగా వింది.

విన్న వెంటనే వేగంగా వెళ్లి స్వామి గారి ముక్కులోకి దూరిపోయింది.

అంతే!... ఆకాశం క్రింద పడేలా, భూమి బ్రద్దలయ్యేలా "హాచ్" అని గట్టిగా తుమ్మారు గోపాల స్వామి.

అంతే! జనాల కళ్లలో కోటి వెలుగుల ఆనందం. సుబ్బారావుకైతే మరీను. కాని అంత లోనే స్వామీజీ ఎక్కడ కళ్ళు మూసుకుంటాడో అన్న భయం కూడా కాస్త వేసింది.

అరక్షణం కూడా లేటు చేయకుండా చెయ్యెత్తి "స్వామీజీకి జై" అన్నాడు.

అంతే ... హాలు అంతా జై జై నాదాలతో మార్మోగిపోయింది.

గోపాల స్వామి అందరిని పరమ సంతోషంగా పలకరించి సమస్యలు చెప్పమన్నట్లు సైగ చేశారు. జనాల ధర్మసందేహాలకు ధర్మ సమాధానాలు చెప్పాడు.

జనాల అద్భుత ప్రశ్నలకి, ఆగకుండా అత్యద్భుత సమాధానాలు ఇవ్వడంతో... స్వామిని మహాద్భుతమైన చప్పట్ల శాలువతో సత్కరించారు.

"స్వామీ! ఎప్పుడు సంతోషంగా ఉండాలంటే ఏం చేయాలి?" బోలెడంత వినయంగా అడిగాడు రామారావు.

స్వామి చిన్నగా నవ్వి- "ప్రత్యేకంగా ఏమి చెయ్యొద్దు నాయనా. ఏం జరిగినా అంతా మన మంచికే అనుకుంటే చాలు" అన్నాడు.

"అలా ఎలా అనుకోగలం స్వామీ! మంచి జరిగితే ఓ.కే. కానీ చెడు జరిగినా, కష్టాలు, బాధలు కలిసొచ్చేసినప్పుడు... అనుకోలేం గదా."

"అనుకోవాలి. ఆనందంగా ఉండాలంటే అనుకోక తప్పదు బాబు".

రామారావు ఇంక మాట్లాడలేదు.

సుబ్బారావుకి చిరాకొచ్చింది.

"అంటే మీకు కష్టం కలిగినా అలాగే అనుకుంటారా?" అడిగాడు సుబ్బారావు కొంచెం కోపంగా.

"అనుకుంటాను!..." అన్నాడు స్వామి.

"రండి మావగారు.. మిమ్మల్ని ఫోన్ చేసి ఎందుకు రమ్మన్నానంటే చూడండి...మీ అమ్మాయి మధ్యాహ్నం రెండు గంటలకి షాపింగ్‌కి వెళ్ళింది. టైమిప్పుడు ఏడవుతుంది. ఇంకా ఇంటికి రాలేదు" అన్నాడు అల్లుడు సంతోష్.

"వస్తుందదండి కంగారేవుంది... ఇప్పటికి ఐదుగంటలేగా అయింది తను ఒక్కోసారి పది గంటలైనా షాపింగ్ చేస్తుంది మరి..."

"అదింకా ముదిరిపోయిందండి.. నేనన్నది... నిన్నటి రెండు గంటలకని.. ఈ రోజుది కాదు!" మరింత కోపంగా చెప్పాడు అల్లుడు.



"ఓహ్! అయితే, ఎవరైనా మిమ్మల్ని లాగి ఒకటి కొట్టారు అనుకోండి. అది మీ మంచికే అనుకుంటారా?" సూటిగా అడిగాడు సుబ్బారావు. ఏదోలా స్వామిని ఇరుకున పెట్టాలనే అతని తాపత్రయం.

గోపాలస్వామి ఉలిక్కిపడ్డాడు.

సుబ్బారావు వైపు ఒకసారి ఓరగా చూశాడు. తరువాత తమాయించుకొని చిన్న నవ్వొకటి బలవంతంగా నవ్వి- "అనుకుంటాను బాబు! ఎందుకంటే నన్ను కొట్టి ఊరుకున్నాడు గాని చంపలేదు కదా" అన్నాడు.

"సరే స్వామి! మిమ్మలని పొడిచి చంపేశాడనుకోండి. అదీ మంచికేనా?..." సుహ్రస్వ ఆలోచన తర్వాత అడిగాడు సుబ్బారావు.

అదిరి పడ్డాడు గోపాలస్వామి.

జనం బోలెడు వింతగా చూస్తున్నారు.

గోపాలస్వామి గొంతు ఒకసారి సవరించుకొని సుబ్బారావు వైపు చూస్తూ-

"మంచిదే నాయనా! ఎందుకంటే ఇహలోకపు కష్టాల నుండి, బాధల నుండి విముక్తి లభిస్తుంది. దేవుని సన్నిధిలో నిత్య సంతోషినై ఉండవచ్చు. అంతేకాదు. నన్ను చంపడం వల్ల అతనిక్కూడా మంచిదే" అన్నాడు.

సుబ్బారావు గతుక్కుమన్నాడు.

"ఎలా స్వామి?" అడిగాడు దీనంగా.

"ఎలా అంటే అతను జైలుకెళతాడు. అతను వెళ్ళనన్నా వారొచ్చి తీసుకెళతారు. ఆకలి బాధ, ఆలి బాధ లేకుండా కారాగారంలో హాయిగా కాలం గడిపేయచ్చు. పైగా బయట కలలో కూడా కలవలేనటువంటి పెద్ద పెద్ద అరాచక రాజకీయ నాయకులను, చీకటి వ్యాపార వేత్తలను ఉచితంగా దర్శించవచ్చు. ముచ్చటించవచ్చును...." అని వ్యంగ్యంగా అన్నాడు గోపాలస్వామి.



స్వామి దెబ్బకి సుబ్బారావు సిగ్గుతో సైలెంట్ అయిపోయాడు. గోపాలస్వామి గర్వంగా గెడ్డం గోకుతున్నాడు.

రామారావు కళ్ల వెంట ఆనంద భాష్పాలు అనంతంగా ప్రవహిస్తుండగా, క్రింద పడి దొర్లుతూ దొర్లు దండాలు పెట్టేస్తున్నాడు.

సభలోని జనులు, స్వామిలోని గొప్పదనాన్ని తెలుగులోని పొడుగాటి పొగడ్తలతో పొగిడేస్తున్నారు.

కొంతమంది మీరే మా ఆధ్యాత్మిక గురువని, ఆనంద కొలువని స్వామి పాదాలపై పడ్డారు.

ఇంకొంతమంది కాలం కలిసిరాని కవులు అప్పటికప్పుడే అర్థపర్థ రహిత పదాలతో అవసరం లేని ప్రాసలతో పాటలు రాసి -

"గోపాల రారా... గోవింద రారా!" అని తెగ పాడేస్తున్నారు. రామారావైతే మరీనూ.

అమ్మవారి జాతరలో పూనకం వచ్చిన వాడిలా ఊగిపోతూ ముందుకి, వెనుకకి జాగ్రత్తగా పడిపోతున్నాడు.

జరుగుతున్న తతంగం అంతా అర్థం కాక సుబ్బారావు అయోమయంగా చూస్తున్నాడు.

ఇంతలో ...

ఒక పే...ద్ద కారు. ఆ కారులో ఐదుగురు పెద్ద మనుషులు అక్కడికి వచ్చారు.

రాములమ్మ, దుడ్డు కర్రలు చేత బట్టిన దున్నపోతుల్లాంటి ఆవిడిద్దరన్నయ్యలు, మరో ఇద్దరు బుర్రమీసాల కర్రి రౌడీలు వచ్చారు. అందంగా లేకపోవడమే కాక, అవసరం లేనంత మందంగా ఉన్న రాములమ్మ కొంగు బిగించి, కాళికలా ముందు కురికింది.

రౌద్ర రూపంలో రాములమ్మని చూసిన గోపాలానికి అలియాస్ గోపాలస్వామికి గుండె

హాస్యానందం జోక్స్ జోక్స్

"ఇదేమిటే.. ఇది!... కుక్క బిస్కట్లు తెచ్చావ్... మనింట్లో కుక్కలేదుగా... దేనికివి?" అడిగాడు పరమేశ్వర్, భార్యని. "అదేవిలేదండి... మీరు నాపట్ల ఎక్కువ విశ్వాసాన్ని చూపిస్తారు కదా... అందుకే ప్రేమతో తెచ్చా మీకోసం" అంది భార్య గోముగా చూస్తూ.

పేలిపోయింది.

వళ్ళు వణికిపోతోంది. పై ప్రాణాలు పైనే పోయినా గుటకలు మింగుతూ భయం... భయంగా చూస్తున్నాడు. జనం ఏం జరుగుతోందో అర్థం కాక కొందరు... ఏం జరుగుతుందా అని కొందరు ఆసక్తితో చూస్తున్నారు.

రాములమ్మ గోపాలస్వామి భుజంపై ధడేల్‌మని బలంగా చెయ్యివేసి, కళ్ళల్లోకి సూటిగా చూస్తూ- "ఏంది... పెనిమిటీ!... బాగుండావా? నువ్వు ఇల్లు వదిలిపోయి సుమారు పదకొండు మాసాలు కావొస్తుంది. ఏడేడో ఎదికాము. దొరకలే. ఈడుండావా! సరే పద ఇంటికి పోదాం" అంది.

గోపాలం నెమ్మదిగా పైకి లేచి గజగజా చలిజ్వరం వచ్చినవాడులా వణుకుతూ-

"అదికాదు రామూ...! మరీ ... నాకూ ... అక్కడికి ... రావడం ... ఇష్టం లే...దు. నేను ఇక్కడే ఉంటాను. దయచేసి నన్ను వదిలే" అన్నాడు హీనాతి హీనంగా, దీనాతి దీనంగా.

రాములమ్మ బిగ్గరగా నవ్వింది.

"వదిలేయడానికా నిన్ను మనువాడింది. నువ్వు చేసిన భాగోతం మర్చిపోయినావా? నువ్వు నా ఆస్తికి ఆశపడి, నాపై మోజు పడి నన్ను పేమించినట్లు నాటకమాడలే.... గది నిజమైన ప్రేమని నేను నిన్ను నమ్మి నీకు మన సిచ్చి... నా డబ్బు యిచ్చి...నీ అప్పులన్నీ తీర్చి ఆనక నన్ను నీ కర్పించలే! నాపై మోజు తీరాక నా డబ్బులతో నా అవసరాలు తీరాక నన్ను వదలి పారిపోతావా! పద. ఇంటికి పోదాం." అంది కళ్ళెర్రజేస్తూ.

"నీవన్నవన్నీ నిజమే రాము. కాని అప్పుడు బుద్ధి గడ్డి తిని అలా చేశాను. దాని ఫలితం చాలా భరించాను. ఇంక నా వల్ల కాదు. నాకు కాసింత ప్రశాంతముగా ఉండాలని ఉంది. నన్ను మళ్లీ ఆ నరకంలోకి లాగవద్దు" అన్నాడు గోపాలం విలాప రాగాన్ని వినిపిస్తూ.

"నువ్వు జేసిన మోసానికి నిన్నిప్పుడే చంపేసేదాన్ని. నువ్వు నాతో ఉండడం నాకు మంచిదని మన శాస్త్రిగాడు జెప్పలే. గందుకే జంపలే. ఇంక నీకేం భయంలే. నా భర్తగా ఉండి నీ సేవలన్నీ అందిద్దువు కాని.... పద!" అంది రాములమ్మ గోపాలం చెయ్యి పట్టుకొని.

"నా ప్రాణం పోయినా సరే. నేను రానంటే రాను. అంతే" అన్నాడు గోపాలం తన చేతిని వెక్కి లాగుకుంటూ.

రాములమ్మలో కోపం ప్రకోపించి, పళ్లు విరిగేలా పటపటా కొరికింది.

"అన్నా! ఈ గోపిగాడు రానంటున్నాడు. మీరు మాట్లాడి తీసుకురండి. రాకపోతే ఈడ్చుకురండి." అని అనేసి గబగబా పోయి కారులో కూర్చుంది.

రాములమ్మ అన్నలు మర్యాదగా మొదట అర్థించి ఆనక హెచ్చరించారు.

గోపాలం ధిక్కరించి, రానని ఎదిరించాడు. ఇంక లాభం లేదని అంతిమ ప్రయత్నంగా

గోపాలాన్ని చెరొక భుజం పట్టుకుని పైకెత్తారు.

గోపాలం పెనుగులాడుతూ- "ఒరేయ్ దుర్మార్గుల్లారా! నన్ను వదలండిరా! నన్ను పదలక పోతే నా శిష్యులు ఊరుకోరురా..." అని అరిచాడు.

అయినా లాభం లేకపోవడంతో జనం వైపు చూస్తూ తన అంతిమ ప్రయత్నంగా "నా ప్రియ భక్తులారా! మీకు నా అవసరం చాలా ఉంది. ఈ రాక్షసుల నుండి నాకు రక్షణ కల్పించండి. ఈ వెధవల నుండి నన్ను విడిపించండి!" అని అర్థించాడు. జనం అంతా "అవును. ఆయన్ని లాలి" అని అరవసాగారు.

రామారావు మరింత అత్యుత్సాహంతో ముందుకి వచ్చి పిడికిలి బిగించాడు.

బిగించి ఊరుకోకుండా "ఆయన మా దేవుడు. ఆయన్ని తీసుకువెళితే మేం చూస్తూ ఊరుకోం" అన్నాడు.

"అవును ఊరుకోం. ఉరుకోం. అంతే" అని చాలామంది కాస్త దూరంగా జరిగి అరిచారు.

దాంతో రామారావు మరింత రెచ్చిపోయి సుబ్బారావు చెబుతున్నా వినకుండా ముందుకురికాడు.

ఒక రౌడి తన చేతిలోని దుడ్డుకర్రతో రామారావు నడ్డిమీద ఒక్కటిచ్చాడు. ఆ దెబ్బకి ఏనుగు తన్నిన ఎలకలా ఎగిరి గుమ్మం అవతల పడ్డాడు రామారావు.

దాంతో జనం చెదిరిన చలిచీమల గుంపులా తలోదిక్కున పారిపోయారు. రాములమ్మ అన్నలు గోపాలాన్ని ఈడ్చుకెళ్ళి కారులో పడేసి కాళ్లూ చేతులు కట్టేశారు.

సుబ్బారావు నెమ్మదిగా కారు దగ్గర కొచ్చి "అమ్మా! ఆయనతో ఒక మాట చెప్పాలి. చెప్పమంటారా!..." అన్నాడు.

రాములమ్మ సరేనని తల ఊపింది. సుబ్బారావు నెమ్మదిగా గోపాలం చెవిలో ... ఏదో చెప్పాడు. వెంటనే గోపాలం టైడ్ లేకుండానే తెల్లబోయి "అవ్వాక్కైనాను" అన్నట్లు అదోలా ముఖం పెట్టాడు. కారెల్లిపోయింది.

రామారావు పరిగెత్తుకొచ్చి "అయనతో ఏం చెప్పావురా?" అని అడిగాడు.

"అంతా మీ మంచికే జరిగింది..." అని తాపీగా బదులిచ్చాడు సుబ్బారావు.

దీపావళి నవ్వులు







పబ్లిక్ టాక్!

పాత కథ క్యారక్టర్‌తో వచ్చిన -భాయి

హీరో నాగార్జున సంధికాలంలో పడి నట్టున్నాడు. ఎలాంటి సినిమాలు చెయ్యాలో తెలియక... తొలి దశలో విక్రమ్ తరువాత వరుస ఫ్లాప్‌లు ఎదురైనప్పుడు ఏర్పడ్డ పరిస్థితి ఇప్పుడు ఆయనలో కలిపిస్తోంది. మాఫియా లీడర్‌గా, డాన్‌గా, రౌడీగా పాత్రలు ఎంచుకొని మాస్‌కు దగ్గరవ్వాలన్న భావన మంచిదే కాని ఆయనకు మాత్రం రౌడీ పాత్రల్లో ప్రజలు అంగీకరించరనే చెప్పాలి. డాన్, కింగ్, కేడీ, రగడ, ఒకే రకమైన పాత్రలు అన్నీ అపజయ పాలైన చిత్రాలే. గ్రీకువీరుడు వంటి లవ్‌స్టోరీ చిత్రాలు కూడా ఆయనకు సరిపోవని ప్రేక్షకులు తీర్పు ఇచ్చారు.

ఈ చిత్రంలో ఒక డైలాగ్ వుంది.

"ఈ ఫీల్డ్‌లో కొత్తగా ఏం చేయ్యాలన్నా నేనేరా" అని. ఆయన స్టార్ హీరోగా మంచి పొజిషన్ ఎప్పుడో సంపాదించారు.

ఇప్పుడు ఇంకా ఇమేజ్ కోసం చిత్రాలు చేయవలసిన అవసరం లేదు. ఫ్యామిలీ ఆడియన్స్‌కి నచ్చే కుటుంబ కథా చిత్రాలు తన పాత్రల ద్వారా అభిమానులకు ఒక రోల్‌మోడల్‌గా వుండే పాత్రలు చేస్తే బాగుంటుంది.

చిత్రం గురించి చెప్పాలంటే మరో ఫెయిల్యూర్ చిత్రం అంతే!

ఇక కథ విషయానికి వస్తే చిన్నతనంలో క్రికెట్ ఆడుతున్న తమ్ముడు అర్జున్‌ను స్నేహితుడు అన్యాయంగా కొడితే విజయ్ అడ్డుకుంటాడు. ఆ స్నేహితుడు కోపంతో పందిరికి నిప్పు పెడితే విజయ్ తండ్రి అది చూసి అతన్ని కొబ్బరికాయలని పెట్టే స్టోర్ రూమ్‌లో తోసేస్తాడు. అక్కడ వున్న గునపం తగిలి ఆ కుర్రవాడు చనిపోతాడు. ఆ విషయం తండ్రికి తెలియదు. విజయ్ నేరం తన మీద వేసుకొని జైలుకి వెళతాడు.

విజయ్ జైలు నుండి వచ్చి హాంకాంగ్‌లో డాన్ డేవిడ్ దగ్గర భాయిగా మారతాడు.

హైదరాబాద్‌లో అండర్‌గ్రౌండ్ కాప్‌గా అర్జున్ డేవిడ్ మనుషులను ఎన్‌కౌంటర్ చేస్తూంటాడు.

అర్జున్‌ని చంపడానికి విజయ్ హైదరాబాద్ వస్తాడు. తమ్ముడని తెలిసి కాపాడాలనుకుంటాడు. చెల్లెలు గీత పెళ్ళని తెలిసి వెడ్డింగ్ ప్లానర్‌గా ఇంటికి వచ్చి చెల్లి పెళ్ళి చేయిస్తాడు. డేవిడ్ మనుషుల నుండి తమ్ముడ్ని కాపాడి తనను లవ్ చేస్తున్న రీచా గంగోపాధ్యాయతో, తండ్రితో హాయిగా వుంటాడు.

ఫస్టాఫ్ నాగార్జునని భాయ్‌గా ఎస్టాబ్లిస్ చేయడానికే దర్శకుడు తాపత్రయ పడినట్టున్నాడు. అప్పుడే వ్రాసిన స్క్రిప్టులా అన్ని సీన్లు అతికినట్టు కనిపిస్తాయి. సాయంత్రం ఆరు గంటల వరకు భాయి, ఆరు తరువాత ప్లేబాయ్ అని శత్రువును చంపకుండా వదలడం... ఫైట్స్ కోసమే సీన్లని క్రియేట్ చేసి బోర్ కొట్టించడం... ఒక సీనైనా బాగుంది అని చెప్పడానికి వీలు లేని సీన్ల మధ్య ఇంటర్వెల్ వస్తుంది. సెకండాఫ్ అండర్ గ్రౌండ్‌లో వున్న పోలీస్ ఆఫీసర్ తన తమ్ముడని తెలిశాక కొంత కథతో చిత్రం నడిచినా కథ పాతదే కావడంతో సినిమా రిజల్ట్ నెగటివ్‌గా మారింది.

నాగార్జున మూడు రకాల గెటప్‌లతో కనిపించినా వెడ్డింగ్ ప్లానర్‌గా గెడ్డం లేనప్పుడు అందంగా వున్నాడు. మిగిలిన వాళ్ళ గురించి చెప్పడానికి ప్రత్యేకత ఏమీలేదు.

కనిపించేది తక్కువ సమయమే అయినా సోనీసూద్ యాక్షన్ మాత్రం బాగుంది.

దేవి శ్రీ ప్రసాద్ సంగీతం హుషారుగా వున్నా పాత ట్యూన్సే కాబట్టి థియేటర్ బయటకు వచ్చాక గుర్తుండదు.

ఈ చిత్రం కూడా అంతే.

చంద్రశేఖర్ త్యాడి

నవ్వుల రారాజు

ఫ్లాష్‌బ్యాక్

చార్లీచాప్లిన్ దగ్రేట్!

విష్ణుభొట్ల రామకృష్ణ

ఫోన్: 9440618122

మనుషులు ఉంటే మాట్లాడలేని వ్యక్తి... ఒక్కసారిగా వేలమంది మధ్య అది రాజకీయ ప్రసంగం చేయటం అన్న విషయం వచ్చే సరికి చాప్లిన్‌కు మరల మనస్సులో పిరికితనం మొదలైంది. మాట్లాడలేదనే అనే భావం ఏర్పడసాగింది. కాని మాట ఇచ్చాడు కాబట్టి మాట్లాడక తప్పని పరిస్థితి.

అనుకొన్నట్లు చాప్లిన్ ప్రసంగం చేయవలసిన సమయం వచ్చింది శాన్ ఫ్రాన్సిస్ కోలో సభా వేదిక మీద దాదాపు పదివేల మంది జనాల మధ్య నిలబడి మాట్లాడుదామంటే గొంతు పెగలని పరిస్థితి. కారణం అంత మంది జనాన్ని ఒక్కసారి చూడగానే అతని నోటిలో మాటరాక గొంతు తడారిపోయింది.

కాళ్ళు వణుకు మొదలైంది. చేతులకు ముఖానికి చమటలు పట్టేశాయి ఒక్కసారిగా ప్రపంచం మొత్తం తిరుగుతున్నట్లు మైండ్ బ్లాక్ అయింది. ఈ స్థితిలో చాప్లిన్ నాల్గు నిమిషాలు కూడ మాట్లాడలేని పరిస్థితి కాని గంటసేపు ప్రసంగించాలి. ఎలా? అని రక రకాలుగా ఆవేదన చెందసాగాడు.

అయినా ధైర్యం తెచ్చుకొని ప్రసంగించాడు చాప్లిన్.

ఆయన చేసిన మొదటి గొప్ప ప్రసంగం ఇది.

చాప్లిన్‌కు వళ్ళంతా చెమటలు, కాళ్ళు చేతులు ఆడటం లేదు. అయినా ధైర్యంగా 'కామ్రేడ్స్' అని సంభోదించాడు. చాప్లిన్ సంభోధనకు అక్కడకు చేరిన వారందరు పెద్దగా నవ్వారు!

తర్వాత తన ప్రసంగంలో తాను కమ్యూనిస్టుని కాను, మానవ మాత్రుడిని. అయినా కమ్యూనిస్టులు మానవులే కదా ఒక కమ్యూనిస్ట్ తల్లి రోదన అయినా...చనిపోయిన వ్యక్తి తల్లి రోదన అయినా ఒకే మాదిరిగా వుంటుంది. ఆ బాధను, రోదనను, ఆ కష్టాన్ని అర్థం చేసుకోవటానికి ఎవరూ కమ్యూనిస్టులు కానక్కర్లేదు. మానవ మాత్రుడైతే చాలు అంటూ మానవత్వం గురించి ప్రసంగించాడు.

రష్యన్లు మన మిత్రులే, వారికి ధన సహాయం చేస్తే సరిపోదు. వాళ్ళ జీవితాలను కాపాడుకోవటానికి వాళ్ళు యుద్ధం చేయటం లేదు. మనందరి జీవిత విధానాలను కాపాడటం కోసం వారు పోరాడుతున్నారు కనుక అమెరికన్లు రష్యన్లకు సహాయం చేయాలి. దీని కోసమే సెకెండ్ ఫ్రంట్‌ను ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రసంగించాడు చాప్లిన్.

అంతే అతని ప్రసంగానికి ఆ హాలులో దాదాపు ఏడు నిమిషాలు కరతాళధ్వనులతో, మెచ్చుకోలుతో సభ ప్రతిధ్వనించింది.

అతని ప్రసంగానికి అచట వాతావరణం రాజకీయంగా వేడెక్కగా, అనవసరంగా నేను ఈ రాజకీయాల్లోకి ప్రవేశించానని చాప్లిన్ ఆందోళన చెందసాగాడు.

అప్పటి నుండి చాప్లిన్ రాజకీయ ప్రసంగాలకు అతని సినిమాల వలే గిరాకీ పెరిగింది. తరువాత కొన్ని వారాలకు న్యూయర్క్ లోని మాడిసన్ స్క్వేర్‌లో 60వేల మందితో దాదాపు 250 కార్మిక సంఘాల వారు ఒక సభను ఏర్పాటుచేసారు.

రష్య యుద్ధ భూమి మీద ప్రజాస్వామ్యం నిలుస్తుందా? నిలవదా? అనే అంశంపై ప్రసంగించమని కోరారు.

ఈ విషయంపై దాదాపు14 నిమిషాలు కాలిఫోర్నియా నుండి టెలిఫోన్ ప్రసంగం చేసాడు చాప్లిన్.

ఈ ప్రసంగంలోని అంశాన్ని పరిశీలిస్తే చాప్లిన్‌కు రాజకీయాలపై ఎంతటి అవగాహన ఉందో... రాజకీయ ప్రసంగాలు ఎంత పదునుగా, సూటిగా, కచ్చితంగా చెప్పగలరో తెలుస్తుంది. ఆయన రాజకీయ ప్రసంగాలతో ఎంతోమంది ప్రభావితులయ్యారో!

జీవితమనే చదువు మినహా పెద్ద పెద్ద చదువులు చదవని చాప్లిన్ ధారావాహిక

ప్రసంగం ఎందరినో ఉత్తేజితులను చేసింది. ఎందరినో ఆకర్షించింది. మరెందరినో కార్యోన్ముఖులను చేసింది అని చెప్పటానికి ఆయన రాజకీయ ప్రసంగీకులుగా మారారు.

ఉద్దండులైన రాజకీయ నాయకులు సైతం విమర్శించలేనంతగా ప్రత్యర్థులను విమర్శించటంలో చాప్లిన్ విజయం సాధించాడు. ఒక విధంగా చెప్పాలంటే నియంత హిట్లర్‌పై తన రాజకీయ ప్రసంగాలను శరపరంపరగా సంధించి హిట్లర్‌పై చాలామందిలో వ్యతిరేకత తీసుకొచ్చాడు.

అదే సమయంలో హిట్లర్‌పై తన వ్యతిరేకతను అతనిపై గల కక్షను తన సినిమా అయిన 'దిగ్రేట్ డిక్టేటర్' (1940వ సంవత్సరం) గా ప్రజల ముందుకు తీసుకొచ్చాడు.

దీనివలన హిట్లర్ వ్యతిరేకతలు మూటగట్టుకొన్నట్లు అయినది. నాజీ వ్యతిరేక ప్రసంగాల వలన, సినిమా వలన చాప్లిన్ సామాజిక జీవితానికి కష్టాలు వచ్చాయి.

చాలా మంది చాప్లిన్‌ని వ్యతిరేకించటం మొదలెట్టారు. కొంతమంది చాప్లిన్‌ను కలవటం తగ్గించారు. ఈ సంఘటనతో చాప్లిన్ మనస్సులో చాలా కలవరపడ్డాడు.

తను తొందరపడ్డాను అని అనుకొన్నాడు. అనవసరంగా రాజకీయాలలో తల దూర్చానా? అని మథనపడ్డాడు.

అసలు రాజకీయాలలో తలదూర్చకుంటే బాగుండేది. దిగ్రేట్ డిక్టేటర్ చిత్రం తీయకున్నా బాగుండేదని చాలాసార్లు అంతర్మథనం చెంది పశ్చాత్తాపపడ్డాడు.

కాని అప్పటకి కాలం మించి పోయింది. చాప్లిన్‌పై కొంత వ్యతిరేక ముద్రపడింది. ఒక వర్గంలో నిరాశ, నిస్పృహ, అతనంటే అయిష్టత ఏర్పడ్డాయి. దీనితో అతని సినిమా జీవితం కొంత దెబ్బ తినింది.

ఎవరు ఎన్ని విమర్శలు చేసిన, ఎవరు ఎన్ని అనుకొన్నా చాప్లిన్ నాజీ వ్యతిరేకి అనే ముద్రపడింది.

చాప్లిన్ జీవితంలో అనేక బాధలు, అనేక మార్పులు జరిగి, వాటినన్నిటిని ఎంతో ఆత్మస్థైర్యంతో ఎదుర్కొన్నాడు. కాని జరిగిపోయిన వాటి గురించి ఏనాడు బాధపడలేదు. కాని ఆయన జీవితంలో ఆయన్ని అత్యంత మానసికంగా ఆర్థికంగా, కృంగతీసిన సంఘటన ఆయన వివాహ జీవితం. ఎందుకంటే ప్రతి మనిషి జీవితంలోను ఎంత సంపాదించిన, చివరకు ఆయనను కంటికి రెప్పలా కాపాడుకోవటానికి, సంసారాన్ని చక్కదిద్దటానికి ఒక స్త్రీ అవసరం.

చాప్లిన్ వంటి కోటీశ్వరుడు. రంగుల ప్రపంచం అయిన సినిమా రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకొన్న వ్యక్తి వివాహ జీవితంపై అతని జీవిత భాగస్వామి, పాత్ర ఎంతైనా ఉంది.

వీటికి తోడు మీడియా దృష్టి కూడా చాప్లిన్ పై ఎప్పుడు ఉండటం 'గ్యాస్‌చిప్స్'తో పాటు, అనేక కథనాలు పత్రికలలో ప్రచురితమయ్యేవి. దీని వలన అతని వ్యక్తిగత జీవితం దెబ్బతింది.

1924వ సంవత్సరం 'ది గోల్డ్‌రష్' చిత్రం తీసే సమయంలో నటి లిటాగ్రే (లొలితామాక్‌మర్రే)తో చాప్లిన్‌కు రెండవ వివాహం జరిగింది. అప్పటికి ఆమె వయస్సు 16 సంవత్సరాలు. వివాహానికి ముందే లిటాగ్రే వారి తల్లి చాప్లిన్ సినిమాలలో నటిస్తు ఉండేవారు.

ఆ పరిచయం వివాహంగా మారినా 1927వ సంవత్సరానికి అది విడాకులు తీసుకొనే స్థితికి వచ్చింది.

అప్పటికి వారికి ఇద్దరు మగపిల్లలు పుట్టారు. అయినా వారి జీవితంలో సంతోషాల కన్నా మనస్పర్థలతో ఎక్కువకాలం గడిచిపోయింది. దానితో వారి మధ్య అవగాహన లేక విడాకుల కోసం అర్జీ పెట్టుకొన్నారు.

(సశేషం)

"సార్ అప్పారావ్‌గారు! మీకు ఫోన్! మీ భార్య కారు యాక్సిడెంట్ అయిందట..." చెప్పాడు వెయిటర్, రెగ్యులర్‌గా బార్ కొచ్చి ఫుల్‌గా మందుచ్చుకునే అప్పారావ్‌తో

"ఓ! ఐ సీ... బాటిల్లో మిగిలిన మందుని గ్లాసులో వేసెయ్" చెప్పాడు అప్పారావ్ ముద్దగా.

"సార్! మీరు మత్తులోవున్నారేమో... నేను చెప్పింది విన్నారా?"మళ్ళీ అడిగాడు వెయిటర్.

"డోంట్ కన్ఫ్యూజ్! మరో అర్ధగంటలో... గుండెలు పగిలి రోదిస్తూ... కన్నీరు మున్నీరవుతున్న అభాగ్యుణ్ణి నువ్ చూస్తావ్లే! నువ్ వెంటనే పోసేయ్" చెప్పాడు వివరంగా అప్పారావ్ దుఃఖించడానికి సిద్ధపడుతూ!

మళ్ల జగన్నాథం స్మారక తెలుగు కామెడీ స్కిట్‌ల పోటీ

ప్రథమ బహుమతి ₹1000 + సత్కారం

ద్వితీయ బహుమతి ₹500 + సత్కారం

ప్రత్యేక బహుమతులు(5) ₹200 + సత్కారం

నిబంధనలు:

- స్కిట్‌లు కేవలం అచ్చులోనికి మాత్రమే. ప్రదర్శించ వలసిన అవసరం లేదు.
- వ్రాతలో రెండు పేజీలు, అచ్చులో ఒక పేజీ మించరాదు.
- ఎక్కడో ప్రదర్శించినవి పోటీకి పంపరాదు.
- హాస్యస్ఫోరకంగా, కొత్తగా ఉండి తీరాలి. వివిధ రకాలుగా ప్రయోగాత్మకంగా ఉంటే మరీ మంచిది.
- ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్లో కూడా ఎంట్రీలు ఆహ్వానించబడతాయి.
- ఫిబ్రవరి 10న ప్రముఖుల సమక్షంలో అనకాపల్లిలో ఘనంగా జరిగే **'బహుమతి ప్రదానోత్సవం'**సభకు విజేతలు హాజరై తీరాల్సిందే. లేనిచో బహుమతిని అందజేయడం సాధ్యం కాదు.
- ఒకరు ఎన్నైనా స్కిట్‌లు పంపవచ్చు. హామీపత్రం మాత్రం తప్పనిసరి.
- బహుమతి పొందినవీ, సాధారణ ప్రచురణకు స్వీకరించిన కామెడీ స్కిట్‌లు 'హాస్యానందం'లో ప్రచురించడంతోపాటు... చమత్కారం.కామ్ వెబ్‌మేగజైన్‌లో కూడా చోటు చేసుకుంటాయి.

పోటీలకు ఎంట్రీలు పంపేందుకు ఆఖరి తేదీ- 31-12-2013

పంపాల్సిన చిరునామా: ఎమ్.వి.జె.భువనేశ్వరరావు(భవన్),
డోర్ నెం.15-21-12/3, ఉమెన్స్ కాలేజీ దగ్గర, అనకాపల్లి-531 002
ఫోన్: 8500669505

వ్యంగ్యచిత్ర విన్యాసం

సరియైన ఆలోచనలకు పనితనం కల్పించి, అద్భుతమైన ఎనాటమీతో కార్టూన్లు గీస్తే...
కార్టూన్ కళని ఆరాధించి... ఆస్వాదించి... వేలకు వేలు కార్టూన్లు గీసి,
ఆనందం... పరమానందంగా భావిస్తే...
అంతర్జాతీయ స్థాయిలో తన సత్తా చాటి 'ఇండియన్ ఇంక్' రుచి చూపించినా...
ఇంటర్నెట్‌లో పుంఖాను పుంఖాలుగా కార్టూన్లు గీసి కొత్త కోణాలను ఆవిష్కరించినా...
...ఇవన్నీ **మన తెలుగు ప్రముఖ కార్టూనిస్ట్ ఒక్కరికే సాధ్యం** అయింది.
ఆయనెవరు? ఆ కార్టూన్ల వెనుక కథ ఏమిటి?...
తెలుగు పత్రికల్లోనే ప్రయోగాత్మకంగా ఒక కార్టూనిస్ట్ కార్టూన్లపై
సమగ్ర పరిశోధనలు చేసి ఒక డాక్టర్ మీకందిస్తున్న

ఈ ధారావాహికం వివరాలు వచ్చే సంచికలో...

జంధ్యాల 'పెన్'డి... పెద్ద చేసిన...

మల్లె పందిరి

పంచరంగుల చిత్రాన్ని
తెలుపు-నలుపుకు దించి
కలం'కరించి
డా॥ దివాకర్ చేసిన
వెండితెర నవ్వులీకరణ
వచ్చే సంచికలోనే...

విజయలక్ష్మీరాజు

పెళ్ళిఫోటో

సీరియల్

"బలే! బలే! చాలా బావుంది" చప్పట్లు చరిచింది కళావతి. అయితే ఒక వ్యక్తి గుర్తింపు పొందాలంటే ఫంక్షన్లకు, మీటింగులకు లేటుగా వెళ్ళి, త్వరగా వెళ్ళిపోవాలన్న మాట. ఈ పాయింటు గుర్తుపెట్టుకోవాలి" అని వ్యానిటీ బ్యాగులోంచి పేపరు పెన్ను తీసి రాసుకుంది.

"చెప్పేది పూర్తిగా వినండి. మూడురోజుల క్రిందట ఓ మీటింగుకు లేటుగా వెళ్ళి త్వరగా వచ్చేశాను."

"ఎవరైనా గుర్తించి అమ్మాయిలు మీ వెనక పడ్డారా?"

"అలాంటిదేం లేదుగానీ చాలామంది మొహాలు కోపంగా పెట్టుకోవటం గమనించాను."

"హయ్యో! అలాగా! తర్వాతేం చేశారు?" పెదవి విరిచి నిరుత్సాహంగా అడిగింది కళావతి.

"నిన్న మరో మీటింగు కెళ్ళాను. లేటుగా వెళ్ళి ఓ పదినిమిషాలు కూర్చుని ఎవరూ చూడకుండా సెల్‌ఫోన్ నరిపించి "హాయ్! వస్తున్నా! ఎయిర్‌పోర్ట్‌కే కదా! వస్తున్నా?... హడావిడి చెయ్యకు. అంటూ ఇటూ అటూ కూర్చున్న అమ్మాయిలను దొంగచూపులు చూస్తూ... బయటకొచ్చాను."

"ఆ తర్వాత?"

"నా వెనకాలే ఓ కానిస్టేబులొచ్చాడు."

"అలాగా! అతనికి కూతురుందేమో... మరీ కానిస్టేబులు కూతురా? పర్లేదులెండి అడ్జస్టు కావచ్చు..."

"ఆపండి! మీకిదేం జబ్బు? పూర్తిగా వినకుండానే వాగేస్తారేంటి? ఆ కానిస్టేబులు కూతుర్ని నాకిచ్చి పెళ్ళి చెయ్యడానికి కాదు నా వెనకాల వచ్చింది."

"మరి?"

"ఏంటయ్యా! నిన్న మీటింగులో కూడా చూశాను. ఇవాళా చూశాను లేటుగా వస్తావు. వస్తే వచ్చావు కూలబడి మీటింగు పూర్తయ్యాక వెళతావనుకుంటే పదినిమిషాలు సీట్లో కూర్చోగానే మూలశంక రోగిలాగా లేచిపోతావు.... పైగా సెల్‌ఫోనొకటి. అదసలు పని చేస్తోందా?... నీలాంటి దొంగనాయాల్లు ఎందుకొస్తారో నాకు తెలుసు. అమ్మాయిలను ఏడిపించేరకం మీది. జేబులు కొట్టే జాతి మీది...ఇంకోసారి నా కళ్ళబడ్డావంటే బొక్కలో తోసి మక్కెలిరగతంతా... జాగ్రత్త. అంటూ దుమ్ము దులిపాడు.

చావుదప్పి కన్ను లొట్టబోయినంతపనయి పరిగెత్తి వచ్చి కొంపలో పడ్డాను గండం గడిచిందనుకుని."

"హయ్యో! మరి ఈ విషయం దేవేంద్ర, ఆర్తిగార్లకు చెప్పారా?"

"ఆహా! విన్నవించుకున్నాను."

"ఏమన్నారు?"

"ఇంకో సలహా అంటూ చెప్పి మరో ఐదొందలు లాక్కున్నారు" అంటూ ముగించాడు హనుమంతు.

"ఈ మూడో సలహా బావున్నట్టుందే" అంది కళావతి.

"వాళ్ళు చెప్పే సలహాలన్ని వినేటపుడు 'ఎక్స్‌లెంట్'గా అనిపిస్తుంది. ఆచరణలో కొచ్చేప్పటికి ప్రాణంమీది కొచ్చినట్టవుతుంది" అన్నాడు హనుమంతు.

జరిగిన కథ: పావని తండ్రి సుబ్బారావు ఒక నవల రాసి కూతురికి ఇస్తాడు. ఆ నవల కథాంశం తన ప్రేమకథేనని చెప్తాడు. అది పావని చదవడం మొదలెడుతుంది. సుబ్బారావు పెళ్ళి చూపులో ఓ ఫొటో చూసిన శ్రీవల్లి ఎవరికీ తెలియని ఆ ఫొటోలోని వ్యక్తుల గురించి తెలుసుకోవడానికి సుబ్బారావు బంధువులందరినీ కలవాలనుకుంటుంది. ఆ భాగంలో సుబ్బారావు పెద్దక్కయ వాళ్ళింటికి వెళతారు.

-ఇక చదవండి

"అలాగా! ఏమయిందేమిటి?" కంగారు నటిస్తూ అంది కళావతి.

"మా ఎదురింటమ్మాయి కాస్త బాగానే వుందనిపించింది. ఆ అమ్మాయి నన్ను గమనిస్తోంది. ఊరికే అలాగే నెమ్మదిగా వుంటే పోయేది. ఈ ముసలి నక్కలు చెప్పాయి కదాని మా నాన్నని ఎదిరించి మాట్లాడాను. అదీ ఇంటి ముందర రోడ్లో బైక్ స్టార్ట్ చేస్తూ. అంతే! మా నాన్న ఇంట్లోంచి పరిగెత్తుకొచ్చి లుంగీ ఊడిపోవటం కూడా మరిచిపోయి నన్నూ, బైక్‌ని రోడ్లో పడేసి తుక్కుతుక్కుగా కొట్టాడు. అన్నట్టు మరిచా... బండబూతులు తిడుతూ... దాంతో అట్టర్ ఫ్లాపయింది"

"అరెరె! ఎంతపని జరిగింది. ఇపుడెలా? ఆ అమ్మాయి మళ్ళీ మీవైపు చూడనే లేదా?"

"ఆ అమ్మాయి నావైపు చూస్తుందో లేదో తెలియదు. సిగ్గుతో చితికిపోయి, మా నాన్న కొట్టిన దెబ్బలకు మూతివాచిపోయి నేనే ఆ వేపు తలెత్తి చూడటం లేదు."

"అలా ఎందుకు చేస్తారు. ఒక్కోసారి అమ్మాయిలకు మీలాంటి వారిమీద జాలి ఎక్కువయి అదే ప్రేమగా మారే అవకాశం ఎక్కువుంది. ఆ మధ్య ఓ సర్వేలో ఈ విషయం వెల్లడైందిట. కాబట్టి మీరు ధైర్యంగా తలెత్తి తిరగండి. అన్నట్టు ఇంకోసారి దేవేంద్ర, ఆర్తిగార్లను కలిసి వివరించండి. మరో సలహా ఇవ్వచ్చు. మరి నేను వెళ్ళి వస్తాను" అంటూ వెళ్ళిపోయింది కళావతి.

'పాపం! కళావతి ఆమెకూ తనకూ ఏ సంబంధమూ లేకపోయినా నా గురించి ఆలోచిస్తుంది' అనుకున్నాడు హనుమంతు.

"ఈ ప్లాన్లన్నీ బెడిసికొట్టాయని ఆర్తి, దేవేంద్రకు చెప్పారా?" అడిగింది కళావతి.

"వాళ్ళేమంటారు? అలా జరిగుండకూడదే! ఇలా జరిగుండకూడదే!... నువ్వు మా ప్లాన్‌ని సరిగా క్యాచ్ చెయ్యలేదనుకుంటా" అంటారు.

"సరే! మూడోప్లాన్ ఏం చెప్పారు?"

"మామూలుగా మా దగ్గరకు కాలేజీ కుర్రాళ్ళు సలహాల కోసం వస్తుంటారు. వాళ్ళకు మేము ముందుగా లెక్చరర్లను ఏడిపించటం, కుళ్ళుజోకులు వేసి క్లాసురూంలో బల్లలదర గొట్టటం లాంటివి చేయించి అమ్మాయిల దృష్టిలో పడేట్లు చేస్తుంటాం. అలా చేస్తే సక్సెస్ అవుతుందా అని ప్రశ్నిస్తే అది వారి వారి అదృష్టాన్ని బట్టి వుంటుంది. కొంతమంది సక్సెస్ అయ్యారు. మరికొంతమంది ప్రిన్సిపాల్ నోటీసు దాకా వెళ్ళి సస్పెండ్ అయినవాళ్ళూ వున్నారు.

మరికొంతమంది తల్లిదండ్రులు చదువుకోమని పంపించి చచ్చీచెడి డబ్బు పంపిస్తుంటే తిన్నదరక్క లెక్చరర్లనే కామెంట్స్ చేస్తావా అంటూ కాలేజీ మాన్పించి నాలుగు బర్రెలు కొనిచ్చి పాలవ్యాపారం చేయించినవాళ్ళూ

వున్నారు. ఇలా కాలేజీ కుర్రాళ్ళ గురించి చెప్పు కుంటూ పోతే ఈ రోజు చాలదు. పోతే నీవు కాలేజీ స్టేజీ దాటివచ్చిన ముదురు బెండకాయ లాంటి వాడివి. నీకు కాలేజీ అమ్మాయిలు సరి పోరు. ఇంటిప్రక్కనో, ఎదురింట్లోనో, మేడపై అద్దెకుండే వాళ్ళనో గమనించు. వాళ్లు విం టుండగా మీ నాన్నని ఎదిరించి మాట్లాడు. వాళ్ళు చూస్తుండగా సెల్‌ఫోన్ చెవిదగ్గర పెట్టుకుని అంతర్జాతీయ సమస్యను చర్చించి నంత సీరియస్‌గా మాట్లాడినట్లు నటించు. అమ్మాయిలెలాగూ ఎదురింట్లోనో, పక్కింట్లోనో కాస్త దూరంగా వుంటూ గుడ్డలారేసు కుంటూనో, ముగ్గేస్తూనో నిన్ను గమనిస్తుం టారు. ఎప్పుడూ అందరిళ్ళల్లో టి.వి.ల శబ్దాలు మారుమ్రోగుతూనే వుంటాయి కాబట్టి నువ్వు సెల్‌ఫోన్‌లో ఏం మాట్లాడుతున్నదీ ఎవ్వ రికీ వినిపించదు. నువ్వు స్టయిల్‌గా వరండాలో పచార్లు చేస్తూ, కాంపౌండ్‌లో తిరుగుతూ వున్న నీ నడకనీ, నీ డ్రస్సునీ మాత్రమే వాళ్ళు గమని స్తుంటారు. కాబట్టి, నడక మీద, డ్రస్సు మీద స్టయిల్ మీద కాన్‌సన్‌ట్రేట్ చెయ్యి! అంటూ చెప్పారు ముసలి దంపతులు.



✦✦✦

"ఈ రోజు ఆకాశం చాలా నిర్మలంగా వుంది కదూ?..." పార్కులో పచ్చగడ్డి మీద వెల్లకిలా పడుకుని అన్నాడు సుబ్బారావు.

"అవును! తుఫాను ముందర ప్రశాంతత లాగా!" అంది శ్రీవల్లి.

"మంచి వాతావరణంలో ఇద్దరం మాత్రమే వున్నప్పుడు ఏవైనా మంచికబుర్లు చెబుతారు కానీ తుఫాను, భూకంపం అంటావేంటి?..." కాస్త చిరాగ్గా అన్నాడు సుబ్బారావు.

"ఆ ఫోటో సంగతి తేలేవరకు నా మనసు తుఫానులా శరీరం భూకంపంలా వుంటుంది. మరి నేనేం చెయ్యను."

"ఓర్నాయనో! ఫోటో! ఫోటో! ఫోటో! ఆ ఫోటో నీ మెదడునింతగా తినేస్తుందని చూచా యగా తెలిసినా నీకు ఆల్బం ఇచ్చి వుండేవారం కాదు. అవునూ! ఇంతకీ మా పెద్దక్కయ్య ఆ ఫోటో గురించి ఏం చెప్పిందన్నావ్!"

"ఆ ఫోటోలో వున్న జంట గురించి తనకు తెలియదట. కాకపోతే ఓ అనుమానం వ్యక్తం చేసింది"

"ఏమిటేంటి?"

"కొంపదీసి మా సుబ్బిగాడు మా అమ్మ నాన్నలకు పుట్టలేదేమో. చెత్తకుండీలో గాని దొరికాడా? లేక ఈ ఫోటోలో వున్న జంట వీడి తల్లితండ్రులేమో!" అంది.

"మా అక్కయ్యకు బావతో వేగి వేగి అన్ని తిక్కమాటలే వస్తున్నట్లుంది. ఈ మాటలు కూడా మా బావ రాగిరేకుల మీద రాసి ఘూస్థా పితం చేసుంటాడు."

"మనం ఊరొచ్చే రోజే మీ బావగారు మీ జన్మవృత్తాంతమంతా రాగిరేకుల మీదికెక్కించి తులసికోట ప్రక్కన పాతేశాడు నేను చూస్తుండ గానే" అంది శ్రీవల్లి.

"ద్రోహీ! నాకా విషయం అక్కడే ఎందుకు చెప్పలేదు?"

"ఉండనీ! అలా పడుంటుంది. ముందు తరాలవారు తెలుసుకుని తరిస్తారు" పకపక నవ్వింది శ్రీవల్లి.

✦✦✦

సుబ్బారావు పెద్దన్నయ్య పేరు వ్యాస్.

ఆయన భార్య పేరు నిర్మల. వారికి ఒకే కూతురు. ఆ అమ్మాయి పేరు అంబిక. ఇంటర్ చదువుతోంది.



"నువ్వు ప్రేమిస్తున్న రాధకి... నువ్వు కడు పేదవాణ్ణని చెప్పేసావా..?" ధైర్యం చేసి అడిగాడు మిత్రుడు అన్వర్ కనకారావ్‌ని.

"ఊఁ...! నిన్ననే చెప్పేసా" చెప్పాడు కనకారావ్.

"ఐతే... రాబోయే రాఖీ పండక్కి ఎక్కడికైనా అజ్ఞాతం లోకి వెళ్ళిపో! నీ లవర్‌కి కనపడకుండా...!" సలహా యిచ్చాడు అన్వర్.

ఇకపోతే వ్యాస్ కాలేజీలో చదువుకునే రోజుల్లో ఓ అమ్మాయిని ప్రేమించాడు. ఆ అమ్మాయి కాలేజీ బ్యూటీ. వ్యాస్ ప్రేమ వన్ వే లాంటిదయిపోయింది. క్లోజ్‌గా మాట్లాడు తోంది కదా నన్ను ప్రేమిస్తోందనుకున్నాడు. ఓరోజు హఠాత్తుగా పెళ్లి శుభలేఖ చేతిలో పెట్టింది. వ్యాస్ స్థాణువైపోయాడు. బాధ భరించలేక ఆత్మహత్యా ప్రయత్నం కూడా చేసి... ఎలాగో బ్రతికి బయటపడ్డాడు. విశ్వా మిత్రగారు కొడుకు గురించి దిగులు పడ్డారు. ఆలోచించారు. ఇలా ఒంటరిగా ఉంచితే లాభం లేదని హడావిడిగా సంబంధాలు చూసి నెలరోజుల్లోపే నిర్మలతో పెళ్ళి జరిపించారు.

పెళ్ళి సమయానికి వ్యాస్‌కు ఉద్యోగం లేదు.

నిర్మల తండ్రి ఉద్యోగం వేయించే పూజీ తీసుకున్నాడు. ఆయన తన పరపతినుప యోగించి అల్లుడికి గవర్నమెంటుద్యోగం తెప్పించాడు. నిర్మలకు అంబిక పుట్టాక ఆరోగ్యం దెబ్బతింది. మళ్ళీ పురుడు వస్తే పెద్ద ప్రాణానికే ముప్పు అని డాక్టరు చెప్పటంతో ఆపరేషన్ చేసి గర్భసంచి తీసివేశారు.

అంబికను అల్లారుముద్దుగా పెంచుకుంటు న్నారు.

సుబ్బారావు, శ్రీవల్లి వ్యాస్ ఇంటికెళ్ళేసరికి అతను లేడు.

నిర్మల ఆనందంగా ఎదురొచ్చి సాదరంగా ఆహ్వానించింది.

అంబిక 'బాబాయ్' అంటూ కబుర్లు చెప్పిం ది సంతోషంగా.

ఇల్లు చిన్నదైనా ఇంటి ముందు తోట అందంగా వుంది. రకరకాల పూలచెట్లు, పండ్ల చెట్లతో, మధ్యమధ్యలో సిమెంటు బెంచీలతో పార్కును తలపిస్తోంది.

నిర్మల వ్యాస్‌కు ఫోన్ చేసి "సుబ్బారావు, శ్రీవల్లి వచ్చారు" త్వరగా రమ్మంది. త్వరగా వస్తానని చెప్పిన వ్యాస్ సాయంత్రం ఐదింటి గ్గాని రాలేదు. సుబ్బారావు చిన్నబుచ్చు కున్నాడు. అన్నయ్యకు మరీ మేనర్స్ తెలీదు. శ్రీవల్లి ముందు తన పరువేం కావాలి, చాలా సార్లు మనసులో అనుకున్నాడు.

"ఎన్ని గంటలకొచ్చారు? ఆఫీసులో చాలా పనుండి రాలేకపోయాను. భోంచేశారా?" అంటూ పలకరించి తన గదిలో దూరాడు.

"మీ అన్నయ్య అంతే బాబూ! తెలిసిందేగా ఎక్కువ మాట్లాడరు. ఏమనుకోకమ్మాయ్" అంటూ సుబ్బారావుకు, శ్రీవల్లికి ఒకేసారి సంజాయిషీ యిచ్చుకుంది నిర్మల.

"భలే వారే! అందరూ ఒకేలా వుంటారా ఏమిటి? మనలో మనకు అనుకోవడాలూ... అపార్థాలూ... ఏం వుండవు" అంది కలిసి పోతూ శ్రీవల్లి.

(సశేషం)



రమ్య...రమేష్...రామ్మూర్తి

భీమరాజు వెంకటరమణ
9849239945

భోజనం చెయ్యటానికి కంచం ముందు కూర్చున్న రామ్మూర్తి కి అందులో కనపడిన పదార్థాలు కాసేపు కళ్ళు బయర్లు కమ్మించాయి. తనకిష్టమైన కొబ్బరిపచ్చడి, గుత్తొంకాయ కూర, మామిడికాయ పప్పు, ముణక్కాడల పులుసు, వడియాలు వగైరా.

"ఏమిటే రాజ్యం ఈ వంటకాలు? చేతికి దొరికిందేదో తరిగిపడేసి వంట అయింది అనిపించే నువ్వు ఇంత శ్రద్ధగా వండి వడ్డించావంటే నా నడ్డివిరిగే విషయమేదో చెప్పబోతున్నావన్నమాట!" అన్నాడు.

"అవేం మాటలండి?... ప్రత్యక్ష దైవమైన భర్తకు ఇష్టమైనవి చేసి పెట్టడం ప్రతి గృహిణి కర్తవ్యం కదటండీ!" అంటూ ఇంకాస్త వంకాయకూర వడ్డించింది భార్య రాజ్యలక్ష్మి.

"ఇలాంటి డైలాగులు ఎప్పుడో పాత సినిమాల్లో తప్ప నీనోటెంబడి ఎప్పుడూ వినలేదే!. విషయమేమిటో చెప్పి తగలడు. అమ్మోరి గుడిముందు మేకపోతుతో సంభాషణలాగుంది నీ వాలకం"

"అబ్బబ్బ... అవేం మాటలండి! మీకోసం సహగమనం చెయ్యమన్నా చెయ్యనూ?"

"నువ్వు చేస్తానన్నా ఇప్పుడు చచ్చే ఆలోచన నాకు లేదుగానీ ముందు ఏం ఘనకార్యం చేసావో చెప్పు!"

"నేను కాదు మనబ్బాయిని ఎవరో అమ్మాయి ప్రేమించిందిట, ప్రేమతో వదలదుట! అవసరమైతే పెళ్ళికూడా చేసుకుంటుందిట!"

రామ్మూర్తిలో ఆ మాటలు పెద్దగా ఎటువంటి రసాయన చర్య తెప్పించలేదు.

విని ప్రశాంతంగా భోజనం చెయ్యడం మొదలు పెట్టాడు. రాజ్యలక్ష్మికి ఆశ్చర్యమేసింది.

"అదేంటండీ! ఈ మాట విని మీరు అగ్గిమీద గుగ్గిలమై కంచం నా మీద విసిరేస్తారేమో ననుకొని క్యాచ్ పట్టుకోవడాని కూడా సిద్ధంగా ఉన్నానే! మీరు అంత ప్రశాంతంగా ఉన్నారే?... నేను చెప్పింది సరిగా వినపడిందా? మళ్ళీ చెప్పేదా?" ధైర్యం చేసి దగ్గరకొచ్చి మరీ అడిగింది.

"రాజ్యం! నీ కొడుక్కి పేరు రమేష్ అని కాదే రోమియో అని పెట్టుండాల్సింది!"

"నా కొడుకేంటండీ? మీకు మాత్రం కొడుకు



"ఇంట్లో ముసలి వాళ్ళకి... పెద్దవాళ్ళకి... ఎక్కడ లేని గౌరవమిచ్చి.. నమస్కరించి వెళ్తున్నాడు. మీ అబ్బాయి ఎప్పట్నించియిది?..." అడిగింది శారద, మిత్రురాలు శోభా నాయుడింటి కొచ్చినప్పుడు "ఆc!... వాడికీ మధ్యే పురా వస్తు శాఖలో ఉద్యోగ మొచ్చిందిలే.. పాతవాటి పై గౌరవం పెంచుకుంటు న్నాడు" చెప్పింది శోభానాయుడు

కాదా?... ఎవరైనా వింటే పెడర్థాలు తియ్య గలరు జాగ్రత్త! ఈ వయసులో నిందలు నేను భరించలేను" అన్నది బుంగమూతి పెట్టి.

"ఏడిసినట్లుంది! ఏదైనా ఘనకార్యం చేస్తే నా కొడుకు అని చెప్పుకుంటాడు ఏ తండ్రైనా, ఇదుగో ఇలాంటి పనులు చేస్తుంటే అలానే అంటారు!... అంతా నీ బుద్ధులే వచ్చాయి. నువ్వు నా వెంబడిపడి అదోలా చూస్తూ నన్ను వల్లో పడేసి కదూ ఇంతదూరం తెచ్చింది?" ముణక్కాడల్లోని గుజ్జు కసిగా పీలుస్తూ అన్నాడు రామ్మూర్తి.

"అయ్యయ్యో! మళ్ళీ అన్నారు ఆ మాట? నేను మీవెంట పడ్డానా?... మీరుకదూ నా చుట్టూ రోజూ ప్రదక్షిణాలు చేసి కాదంటానే మోనని ముఖం పరమ దీనంగా పెట్టి... గడ్డం పెంచి, పేషెంట్‌లాగా అయిపోతుంటే జీవ హింస ఎందుకులే అని నేను ఒప్పుకున్నం దుకు నన్ను బదనాం చేస్తారా?"

"రాజ్యం! అదేమిటే ఆ కళ్ళలో ఎర్రజీరలు? అలా చూడకు! ఇందాకే కదా పతియే ప్రత్యక్ష దైవం అదీ...ఇదీ అన్నావ్? అంతలోనే మారి పోయిందా?... ఏదో సరదాకి అన్నాలే!"

ప్రక్కన కుర్చీలో కూర్చుంది రాజ్యలక్ష్మి.

"అలా రండి దారికి! వాడికొచ్చిన బుద్ధులన్నీ మీవే! అమ్మను కాబట్టి నాకు చెప్పుకున్నాడు! మీరెక్కడ తన్నితగలేస్తారో అని భయం వాడికి"

"అది కాదు రాజ్యం!... టెన్త్‌లోనే ఒకర్తిని ప్రేమించానన్నాడు. కొన్నిరోజులకే అమ్మాయి కాదన్నదన్నాడు...ఆమెకు తను నచ్చలేదన్నాడు. ఫలితంగా తెలుగు సబ్జక్టు పోయింది... సెప్టెంబర్లో అఘోరించాడు.... మళ్ళీ ఇంటర్లో మరోపిల్లను ప్రేమించానన్నాడు... మళ్ళీ ఎందుకో అదీ తుస్సుమన్నది.... ఆ పిల్లకు ప్రేమంటే అసలు అర్థమే తెలియదన్నాడు. ఈ సారి ఇంగ్లీషులో పోయింది. మళ్ళీ సప్లిమెంటరీ రాసి అయిందనిపించాడు. ఎలాగో బి.కాం.లో చేరిపించాను.... ఈ ఒక్క సంవత్సరం చదివి అయిందనిపిస్తే ఏ బట్టల షాపులోనో గుమా స్తాగానైనా పడేస్తే, బ్రతుకీడుస్తాడు అనుకుని ఆశపెట్టుకున్నాను....

ఇప్పుడు మళ్ళీ ప్రేమంటున్నాడు. అయినా వీడివాలకం చూసి ఎవర్తైనా ప్రేమిస్తుందా?... ఆ చింపిరి జుట్టు, వారాల తరబడి దేకుతున్న జీన్స్‌ప్యాంటు. ఏమిటేమిటో రాసున్న టీషర్టు.... వెకిలి చూపులు... కన్నవాళ్ళం మనకే కంపరం పుడుతుంటే ఏ పిల్లకైనా ఎలా నచ్చుతాడే?...

ఈ గోలంతా ఎందిరా అని నాలుగు తగిలి ద్దామంటే ఏ అఘాయిత్యం చేసుకుని తగలడ తాడో అని సంశయం. అందుకే వాడి ఆటలు, నీ సిఫార్సులు సాగుతున్నాయ్" అన్నాడు చెయ్యి కడుగుతూ.

"ఒక్కగానొక్క నలుసు!... మనమే వాణ్ణి చిన్న చూపు చూస్తే ఎలాగండీ! వాణ్ణి ఎప్పటికైనా ఒక ఇంటివాడిని చెయ్యొద్దూ?... అదేదో కాస్త ముందే చేస్తే సరి! ఏమంటారు?"

"వాడు నలుసేంటే! నలుడు, భీముడు టైపు.. కాకపోతే వాళ్ళు వంట చేస్తారు, వీడు తినటం మాత్రం చేస్తాడు. కుదిరినప్పుడల్లా ఇదుగో ఇలా ప్రేమ, దోమ అంటూ మన దుంప తెంచుతాడు. అయినా వీణ్ణెవరు వరిస్తారు? చూద్దాం...ఈసారేమౌతుందో!... తొందరెందుకు?" అన్నాడు కుర్చీలో కూలబడుతూ.

"హమ్మయ్య! ఇప్పుడు నా మనసు కుదుట పడింది... ఇంతకు ముందు రెండుసార్లూ అమ్మాయిలే వద్దన్నారు. ఈ సారి ఈ అమ్మాయి ఎవరోగాని వీణ్ణే కావాలంటుందిట" మురిసి పోతూ చెప్పింది రాజ్యలక్ష్మి.

"అయినా రాజ్యం! ఒక్కడు ఇంతమందిని ప్రేమించడమేమిటే? అదీ పదో తరగతి నుంచే! మన రోజుల్లో ఇలా ఉందా?"

"ఆ మాట ఒకసారి నేనూ అడిగానండీ! ఒకమ్మాయిని ప్రేమించి కాదనిపించుకొని... కుమిలిపోవడం ఓల్డ్ ఫ్యాషన్‌ట, తనకు నచ్చిన తనను మెచ్చిన అమ్మాయి దొరికేవరకూ ఎంత మందినైనా ప్రేమించుకుంటూ పోవాలిట...ఇది లేటెస్ట్‌స్టైల్‌ట! ఒక్కమాటలో చెప్పాలంటే ఉద్యోగ ప్రయత్నంలా దొరికిందాకా చెయ్యాలిట. తను ఆలస్యంగా మొదలు పెట్టాడుట. ఎదురింటి రాకేష్ ఎనిమిదో తరగతి నుండే మొదలు పెట్టాడుట. కాలానికి తగ్గట్లు పిల్లలు తయారయ్యారు. మనమేం చేస్తాం చెప్పండి. కన్నపేగు" అంటూ చీరకొంగుతో కళ్ళు తుడుచుకుంది.



"అదుగో అదేమంటే కన్నపేగు కాకరకాయ అంటూ రాగాలుతీసి నా దుంపతెంచుతావ్!... ఇంతకీ ఆ అమ్మాయి ఎవరట?... వివరాలు ఏమైనా చెప్పాడా?"

"ఇది ఇవాల్టి కథ కాదండీ! నాకూ మొదట నమ్మకం కుదర్లేదు... విషయం ఒక కొలిక్కి వచ్చిందాకా మీకు చెప్పడం ఎందుకులే అని ఆగాను. పేరు రమ్యట... ఆ అమ్మాయిని మన వాడు ఇప్పటివరకూ చూడలేదుట. వారానికో ఈ మెయిల్ పెడుతుందిట. తను ఈ కాలనీ లోనే ఉంటుందిట. రోజూ మనవాణ్ణి గమనిస్తుందిట... బి.కాం మంచి మార్కులతో పాస్ అవగానే తనే ఎదుటపడి..." ఆ తర్వాత చెప్పడం ఆపేసింది రాజ్యలక్ష్మి.

"ఎదుటపడి? ఏం చేస్తుందిట?" చివరక్షరం వత్తి పలికాడు రామ్మూర్తి.

"నేను చెప్పనుబాబు నాకు సిగ్గేస్తుంది!"

"మధ్యలో నీకు సిగ్గేంటే!... అదీ పాతపడి పోయిన ఈ అర్భకపు మొగుడి ముందు!"

"... ... ..."

"ఎదుట పడి నడిరోడ్డులో బుగ్గమీద ముద్దు పెడతానన్నదా ఏమిటీ?..." అన్నాడు.

"ఆఁ! ఆ విషయం మీకెలా తెలుసు? అంత కరెక్ట్‌గా ఎలా చెప్పారు..." ఆశ్చర్యపోయింది రాజ్యలక్ష్మి.

"అలా కాక ఈకాలం పిల్లలు ఇంకెలా చెబుతారు?... మన కాలంలోలాగా పచ్చ చీర కట్టుకొని రాములవారి గుడికొస్తాను... లాంటి మాటలు చెబుతారా?... అయినా తల్లితో ఏ మాటలు చెప్పాలో ఏవి చెప్పకూడదో కూడా తెలిసేడవదు తింగరోడికి" సంభాషణను దారి మళ్ళించే ప్రయత్నం చేసాడు రామ్మూర్తి.

"ముందు నిజం చెప్పండి! ఆ అమ్మాయి అన్న మాటలు మీకెలా తెలుసు?...వాడు నాకు మాత్రమే విషయాలు చెబుతున్నాడు. అదీ నేను





"పూజారిగారు...!
నాపేర్న అర్చన చేయండి...
షార్ట్ పీరియడ్‌లో ఎక్కువ
ధనాన్ని, పేరుని తెచ్చుకునేలా"
అడిగింది కొత్తమ్మాయి
హీరోయిన్‌గా ట్రై చేస్తూ, గుడికొచ్చి
నపుడు.
"కాస్ట్యూమ్స్సేన... మృగ్యం...
రూపేణ...సౌందర్యం...పూర్ణ...
నగ్నస్య... సకలైశ్వర్యవృద్ధిరస్తూ" అర్చన
చేసి ఇచ్చారు పూజారిగారు లేటెస్ట్
ట్రెండ్‌ని ఫాలవుతూ.

తరచి తరచి అడుగుతుంటే! కొంపదీసి వాడి మెయిల్స్ చూస్తున్నారా? వాడి పాస్‌వార్డ్ ఎలా కనుక్కున్నారు?" ఆశ్చర్యంగా అడిగింది.

నోరు జారినందుకు నాలిక కరుచుకున్న రామూర్తికి భార్య ముఖం చూసి ఇక నిజం చెప్పేయాలనిపించింది.

"ఎలా తెలుసంటే....ఆ ఈ మెయిల్స్ పంపుతున్నది నేనే కాబట్టి!" అన్నాడు తాపీగా.

రాజ్యలక్ష్మికి కరెంటు షాకు తగిలినట్ల యింది.

"మీరా?... వాడికి అమ్మాయి ఇచ్చినట్లు మెయిల్స్ మీరివ్వడమేమిటండీ? నాకు బుర్ర తిరిగిపోతోంది. విషయమేమిటో అర్థమయ్యేట్లు చెప్పండి" దగ్గరకొచ్చి మరీ అడిగింది.

"లేకుంటే ఏం చెయ్యాలే రాజ్యం! వీడు పదో తరగతి నుండి ప్రేమలు మొదలు పెట్టి చదువు నాశనం చేసుకుంటున్నాడు. వీడిని ఎవరైనా ప్రేమిస్తారని నాకు నమ్మకం కలుగలేదు... అందుకే ఈ పథకం వేశాను.

మనం పెళ్లైన కొత్తల్లో మీవాళ్ళింటికి నువ్వెళ్ళినపుడు మనం రాసుకున్న ఉత్తరాలు, పాత కిషోర్ కుమార్ పాటలు గుర్తు తెచ్చుకొని విరహవేదన పడుతూ వాడికి మెయిల్స్ చేస్తున్నాను... అమ్మవు కాబట్టి నడిరోడ్డులో బుగ్గ మీద ముద్దు వరకే నీకు చెప్పాడు. నిజానికి నేను ఇంకా రెచ్చిపోయి నానా ఛండాలం రాస్తున్నాను. మధ్యమధ్యలో వాడికి టార్గెట్లు పెట్టి డిగ్రీ మంచి మార్కులతో పాసు అవ్వాలని చెబుతూ వచ్చాను. నా ప్రయత్నం ఫలిస్తున్నది... ఈ మధ్య చూస్తున్నాను... వాడు బాగానే చదువుతున్నాడు... పాస్ అవుతాడు కూడా!" అన్నాడు ఘనకార్యం చేసినట్లు భావప్రకటన చేస్తూ.

"మరి వాడు నిజంగానే పరీక్షల్లో పాసై ఆ అమ్మాయి కోసం చూస్తే?..."

"ఏముంది!... ఉద్యోగంలో చేరగానే బుగ్గ మీద కాదు ఏకంగా మూతి మీద అనో... ఏదో చెప్పి మరో టార్గెట్ పెడతాలేవే!... తప్పుతుందా ఖర్మ"

"ఒకవేళ వాడు ఉద్యోగంలో చేరితే?" రాజ్యలక్ష్మి ముఖంలో అయోమయం.

"అంతకంటే ఇంకేం కావాలే మనకు!...ఆ మాత్రం వాడు ప్రయోజకుడైతే నా స్నేహితుడి కూతురుంది. కాస్త ఇబ్బందుల్లో కూడా ఉన్నారు. పదోతరగతి వరకే చదివింది. ఆ అమ్మాయిని రంగంలోకి ప్రవేశపెడతా! ఈ మెయిల్ రమ్యగా!" అన్నాడు కనుబొమ్మలు పైకెత్తి సీలింగ్ వైపు చూస్తూ.

నోరెళ్ళబెట్టి నీలుక్కుపోయిన రాజ్యలక్ష్మి అలాగే వెనక్కి తూలి పడిపోయింది. థాంక్ గాడ్! అక్కడ సోఫా సిద్ధంగా ఉంది.

కథ

క్రిష్ణ గాడు పెళ్ళికొడుకాయెనే...

నారంశెట్టి ఉమామహేశ్వరరావు
9490799203

వెడ్డింగ్ కార్డ్ మీద అడ్రసు ఇంకోసారి చూసి ఆటో వాడికి చెప్పాను- "సీతమ్మధార... కె.ఎస్.ఆర్.ఫంక్షన్ హాలుకి పోనీ".

కార్డు చాలా అందంగా ఎనిమిది పేజీల్లోఉంది. పెళ్ళికుమార్తె, పెళ్ళికొడుకు ఫోటోలు అందంగా కన్పించాయి. రైల్వే శాఖలా తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషల్లో ముహూర్త సమయం, విందు డిటైల్స్ అచ్చేశారు. క్రిష్ణ వెడ్స్ ఇందిర. ఆ వాక్యాలు చదవగానే క్రిష్ణ పెళ్ళిచూపుల తతంగమంతా నా కళ్ళముందు గిర్రున తిరగసాగింది రోడ్ మీద పరిగెడుతున్న ఆటో చక్రంలా.

ప్రపంచంలో ఎనిమిదో వింతలా... మా ఫ్రెండ్స్ అందరం కలిస్తే టాపిక్ క్రిష్ణ మేరేజి వైపు మళ్ళేది.

ముప్పయ్యొనిమిది ప్లస్ వచ్చినా పెళ్ళి కాక పోవడం...పూజకు పనికి రాని పువ్వు గురించి విన్నాను. అలాగే 'పెళ్ళికి పనికి రాని క్రిష్ణ' కూడా వినాలేమో అన్న భయం కలిగేది. ఏ ఒక్క తండ్రీ తమ పిల్లనిచ్చి పెళ్ళి చేస్తామని ముందుకు రావడం లేదు. అందగాడు కాదా అంటే ఊహూ!... మహేష్ బాబు అంత కాక పోయినా వరుణ్ సందేశ్‌లా ఉంటాడు.

చదువు లేదా అంటే ... అబ్బో బాగానే చదువు కున్నాడు! ఇంజినీరింగ్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాడు. ఉద్యోగం విషయానికొస్తే ఎమ్మెన్సీలో జాబ్. పోనీ ఆడపిల్లల బాధ్యతలుండి అవతల వారు తమ పిల్లనివ్వడానికి ముందుకు రావ డం లేదా? అంటే రామ!రామా!! కానే కాదు.

ఆ మాటకొస్తే క్రిష్ణకి అక్క చెల్లెల్లు లేనేలేరు. మరి ఎందుకు పెళ్ళి కావడం లేదు?

కారణం... వెరీ సింపుల్!

క్రిష్ణకు వంట రాదు. వంటొచ్చిన అమ్మా యినే చేసుకోవాలనే పట్టుదలతో ఉన్నాడు. ఇప్పటికే సెంచరీ దాటి పెళ్ళి చూపులు చూశాడు. పెళ్ళి చూపులు మొదలు పెట్టిన కొత్తలో మనవాడు అన్ని చోట్లా ఒకటే ప్రశ్న వేసేవాడు. 'వంటొచ్చా?'

అమ్మాయి తరుపువారు రాదని చెప్పడం మనవాడు కోపంగా లేచి వచ్చెయ్యడం... పెళ్ళిళ్ళ పేరయ్యను పిలిచి 'ముందుగానే అన్ని విషయాలు తెలుసుకోనక్కరలేదా?' అని కస రడం జరిగేది.

'అమ్మాయి బాగుంది. ఓ.కే. చెప్పరా!' అని తల్లీతండ్రీ మొత్తుకుంటూ చెప్పిన మాటలు విన్పించుకునే వాడు కాదు.

" ఆఁ! బాగుంటే?... అమ్మాయిని చూస్తూ కూర్చుంటే కడుపు నిండుతుందా?... వంట చేయడంరాని అమ్మాయిని చేసుకొని ఏం సుఖ పడతాను. నాక్కూడ వంట రాదు' అని ఎదురు తిరిగేవాడు.

చెప్పాలంటే క్రిష్ణ చదువులో జీనియస్.

ఎప్పుడూ బాగా చదవాలని తపన పడేవాడు. చదివినంత కాలం హాస్టల్లో ఉన్నాడు. జాబ్ వచ్చిన తర్వాత... అమ్మానాన్నలను తనతో తీసుకుపోయాడు. అలా వంట నేర్చుకునే అవకాశం చేజార్చుకున్నాడు. ఖాళీ టైముంటే మేగజైన్స్‌కి ఆర్టికల్స్ రాస్తాడు తప్ప వంట నేర్చు కో(లే)డు.

ఇరవై ఎనిమిదేళ్ళకి జాబ్ లో సెటిలయ్యాడు కానీ ముప్పయ్యెనిమిదొచ్చినా లైఫ్ లో సెటి లవ్వలేదు.

అందుకే క్రిష్ణ నాన్నగారు అప్పుడప్పుడు అనే వారు. 'వీడు ఆడపిల్లగా పుట్టుంటే ఇప్పటికే పెళ్ళి చేసి ఇద్దరు మనవళ్ళని ఎత్తుకొనేవాడిని. వీడి పెళ్ళికొరకు గత పదేళ్ళుగా ఎక్కేగడప దిగేగడప అనకుండా ఎన్నో తిరుగుతున్నాము. పెద్దోళ్ళిద్దరి కోసమయితే అసలు శ్రమే పడ లేదు'.

ఈ మధ్య కనబడిన ప్రతీవారితో ఈ విషయం చెప్పి బాధపడుతున్నారు.

క్రిష్ణకు ఇద్దరూ అన్నలే. వారిద్దరూ చిన్న చిన్న బిజినెస్‌లు చేస్తుంటారు. వారి పెళ్ళి పెద్ద సమస్యేం కాలేదు. కారణం వారికి వంటొచ్చు.

క్రిష్ణ మొదట్లో పెళ్ళిచూపులకి శ్రీకాకుళం వెళ్ళినప్పుడు అమ్మాయిని చూసి 'వంటొచ్చా?' అని అడిగితే అమ్మాయి తల్లి "వంట చేయడం మా ఇంటా వంటా లేదు. మా ఇంట్లో వంట చేయడం మగవాళ్ళ బాధ్యత... భార్యని పోషిం చాల్సిన పని భర్తదే కదా!... నువ్వామాట విన్లేదా?" అని అడిగింది.

క్రిష్ణకు బుర్ర గిర్రున తిరిగింది.

తరువాత బొబ్బిలి అమ్మాయిని చూసేం దుకు వెళ్ళినప్పుడు అదే ప్రశ్న అడిగితే అక్కడ కూడ అలాంటి జవాబే వచ్చింది.

"మా ఇంట్లో వంట చేయం నాయనా... ఇంకా దానికేం వంట వచ్చి చస్తుంది!" అని బామ్మ చెప్పింది.

క్రిష్ణ ఆశ్చర్యపోయాడు.

"వంట చెయ్యరా?... మరేం తింటారు? కొంపదీసి గాలి భోంచేసి బ్రతికేస్తున్నారా?" అడిగాడు.

"మనవడు హాస్యచతురుడే సుమీ. వంట చేయము అన్నాను కానీ... తినము అన్లేదు నాయనా!" బామ్మ క్లారిఫై చేసింది.

"రెంటికీ తేడా ఏమిటో" ఆసక్తిగా అడిగాడు క్రిష్ణ.

'మా పూర్వీకుల్లో ఒకరు వంట చేస్తుండగా పొయ్యిలో నిప్పు బట్టల మీద పడి కాలి చని పోయారట. అప్పటినుండి వంటగది అనేది మా ఇళ్ళలో కట్టడం మానేశారు... అలా వంట మాఇంటి నుండి శాశ్వతంగా దూర మయింది." బామ్మ చెప్పింది.

బహుశా బామ్మ మాటంటే ఇంట్లో అంద రికీ గౌరవమనుకుంటాను. ఆమె మాత్రమే మాట్లాడుతోంది.

"అది కాదు బామ్మగారూ...మీరు వంట

డాక్టర్-"మీ ఫీల్డ్‌లో సీరియస్‌నెస్ ఎక్కువైంది... అందుకే నవ్వొచ్చే సన్నివేశాల్ని కల్పించుకొండి... లేదా చూడండి!" అన్నాడు.
"ఐతే... టి.వి. లో అసెంబ్లీ సమావేశాల్ని చూడొచ్చా డాక్టర్...! వాటిని చూస్తే నాకు పక పకా నవ్వొచ్చేస్తుంది." అమాయకంగా అడిగాడా పేషేంట్.



ఎందుకు మానేసారో చెప్పారు కానీ ఏమి తింటారో, ఆ తిండి ఎలా వస్తుందో చెప్పనే లేదు." మరల క్రిష్ణ అడిగాడు.

"మనవడికి తొందర బాగా ఎక్కువే సుమీ! అక్కడికే వస్తున్నా. ఆ రోజుల్లో మా పూర్వీకులందరూ పేదరాసిపెద్దమ్మ ఇంటికెళ్ళి భోజనం చేసేవారు. తరువాత కాలంలో పూటకూళ్ళ ముసలమ్మ ఇంటికెళ్ళి తినేవారు. కాలం మారుతున్న కొద్దీ ఫేషన్ పెరిగి హోటళ్ళు వచ్చాయి కదా. ఇప్పుడు ఇంటికే పార్సిల్ తీసుకొస్తున్నారు. అవి తినే బ్రతుకుబండి లాగించేస్తున్నాము" చెప్పింది బామ్మ.

క్రిష్ణ ఆ ఇంటి వంటింటి భాగోతం వినగానే భయంతో బయటకు పరుగు తీసాడు.

మిగతావారు అనుసరించారు.

మరోసారి విశాఖపట్టణం మ్యాచ్ చూడ్డానికి వెళ్ళినప్పుడయితే... అమ్మాయి తల్లి గయ్ మని పైకి వచ్చింది.

"అసలు అమ్మాయికి వంటెందుకు నేర్పాలి. మేము హోటలేమయినా నడుపుతున్నామా? వంటోడు రాకపోతే స్టాండ్ బై గా అమ్మాయిని పెట్టి వంటేమైనా చేయిస్తామా? పెళ్ళిచూపుల్లో ఏమడగాలో తెలియదూ! ఏ పాటో, నాట్యమో వచ్చా అనడగాలి కానీ..." అని తిరగబడింది.

ఇంకోసారి కాకినాడ సంబంధం కోసం వెళ్ళినప్పుడు అమ్మాయి తల్లి అన్న మాటలు ఇంకా మరవలేక పోతున్నాను...

ఆవిడ మహిళా మండలి అధ్యక్షురాలని తెలియక మనవాడు ఎప్పటిలాగే టేప్ రికార్డర్ ఆన్ చేశాడు.

అంతే! ఆ ప్రశ్న అడగ్గానే ఆవిడ ఆదిపరాశక్తిలా మారిపోయింది.

"అసలు ఆడదే వంటెందుకు చేయాలి? ఎన్నాళ్ళీ పురుషాహంకారం? మా ఆడవాళ్ళు వంట గదికే పరిమితమవ్వాలా? స్త్రీలు రోజంతా నాలుగ్గోడల మధ్య పొగ పీలుస్తూ, చెమట కారుస్తూ పూటకొక రుచితో వంటలు చేస్తే ఆంబోతుల్లా మెక్కి తిరగడం తప్ప మగాళ్ళకేం తెలుసు ఆడదాని విలువ?..."

ఆమె ఇంకా మాట్లాడుతూనే ఉంది.

అయితే క్రిష్ణ ముందుగా ధైర్యం తెచ్చుకొని బయటకు నడిస్తే మిగిలినవాళ్ళు ఫాలో అయిపోయారు.

మరోసారి... ఆముదాలవలస వెళ్ళినప్పడయితే 'వంట చేసే టైం అసలు ఇప్పటి ఆడాళ్ళకెక్కడుంది' తిరిగి ప్రశ్నించింది అమ్మాయి తల్లి.

క్రిష్ణ కాసేపు సరదా పడ్డాడు.

అమ్మాయి జాబ్ చేస్తుందేమో అనుకొన్నాడు మనసులో .

"నిజమే వర్కింగ్ ఉమెన్ పరిస్థితి అంతేనండి. ఒక ప్రక్క ఆఫీసులో పని. మరో పక్క ఇంట్లో పనంటే కష్టమే మరి" సానుభూతిగా వత్తాసు పలికాడు.

"జాబా! జాబేమిటీ? జాబ్ చెయ్యాల్సిన గతి మా అమ్మాయికి పట్టలేదు' మరలా అందామె.

"మీరే కదా!. వంట చేసే టైం ఆడాళ్ళకెక్కడుంది అన్నారు. మరి జాబ్ చేస్తేనే కదా టైమ్ సరిపోనిది" జవాబిచ్చాడు.

"అదికాదహె! ఉదయం లేచిన దగ్గర నుండి పడుకునే వరకూ అన్ని టి.వీ. చానల్స్‌లో వచ్చే సీరియల్స్ చూస్తే సరిపోతుంది. తినడానికే టైమ్ మిగలడం లేదు. ఇంకా వంట గురించి మాట్లాడితే చిరాగ్గా ఉంటుంది." జవాబిచ్చిందా మహాతల్లి.

అది అయిదేళ్ళ క్రితం నాటి మాట.

తరువాతేమో ట్రెండ్ ఇంకోలా మారింది.

హాస్యానందం జోక్స్

"ఈ రిపోర్ట్స్‌ని చూస్తుంటే.. సువ్ రోజూ ఎడతెరపి లేకుండా వైన్ షాపులో తీర్థం పుచ్చు కుంటున్నావని అర్థమైంది నాకు" చెప్పాడు డాక్టర్, పేషెంట్ దేవదాసుతో.

"ఐతే నేనేం పుచ్చుకోవాలి డాక్టర్" భయంగా అన్నాడు దేవదాసు.

"ఇందులో నీ లివర్ మిస్స యింది... ఇక పై 'ఆ' తీర్థం బదులు తులసి తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధంగా వుండండి"

2011 జనభా లెక్కల ప్రకారమనుకుంటా... అమ్మాయిలేమో ప్రతి వెయ్యి మంది మగాళ్ళకి 922కి తగ్గిపోయారు. అప్పటినుండి పెళ్ళి చూపుల్లో అబ్బాయిలని అమ్మాయిలు ఇంట ర్వ్యూ చెయ్యడం మొదలయ్యింది.

తొందరగా ఏ మ్యాచూ సెట్టవకపోవడంతో మనవాడిలోనూ బెరుకు మొదలయ్యింది.

కూరలమ్మే చిన్నమ్మ 'బెండకాయలు.. బెండ కాయలు' అని పిలిచినా సరే 'ముదిరిన బెండ కాయలూ.. బెండు... కాయలూ ' అని తననే వెక్కిరిస్తున్నట్లు ఫీలయి భుజాలు తడుము కొనేవాడు.

మన క్రిష్ణకు అమ్మాయిలను ఇంటర్వ్యూ చేసే స్థితి నుండి చెయ్యబడే స్థితి వచ్చేసరికి ఇబ్బందిగా అన్పించేది.

కొంతమంది అమ్మాయిలు మరీ ఫాస్ట్.

"మీ ఏజ్ ఎంత?' అని అడిగేవారు.

మనవాడేమో 35 ప్లస్ చెప్పగానే "ఇంత వరకు ఎవరూ పిల్లనివ్వలేదా? కారణమేంటి" అని కూపీ లాగేవారు.

మనవాడి పరిస్థితికి జాలేసేది.

ఇంకో అమ్మాయయితే సిగ్గులేకుండా –

"నిన్ను పెళ్ళి చేసుకుంటే బాగా సుఖపెడ తావా?" అని అడిగేసింది.

క్రిష్ణ సిగ్గుతో ముఖం దించుకుని తలూపు తుంటే "ఏయ్ మిస్టర్! సిగ్గుపడింది చాలుగానీ నేనన్నది ఆ ఉద్దేశంతో కాదు. నేను సీరియల్స్ చూస్తూ కూర్చొని తిండి విషయం మరిచి పోతుంటా! రకరకాల వంటలు వండి సమ యానికి తిండి పెట్టి సుఖపెడతావా... అని అర్థం" అని వివరించింది.

సపరేట్‌గా క్లారిఫై చేస్తే గానీ అర్థమై చావదు ఇప్పటి అమ్మాయిల లాంగ్వేజ్.

ఇంకో అమ్మాయయితే "మీకు వంట వచ్చా రాదా అన్నది నాకనవసరం. నేను వంట చేయను. మీరే వంట చేస్తారో, హోటల్ నుండి తీసుకొస్తారో మీ ఇష్టం... నాకు కూర్చున్న దగ్గరకే అన్నీ అందించాలి" కండిషన్స్ లిస్ట్ విప్పింది.

క్రిష్ణకు తల తిరిగి పోయేది. 'పాపం ఈ అమ్మా యిలను మగవాళ్ళు పెళ్ళిచూపులు చూసి ప్రశ్నలడిగినప్పుడు ఎంత విసిగి పోయారో... ఆ కసంతా నామీదిప్పుడు చూపుతున్నట్లుంది' అనుకునేవాడు.

ఇలా పెళ్ళి చూపుల్తో విసిగి పోయాడు.

అప్పుడప్పుడు తోడు వెళ్ళిన నాకే ఇలా ఉంటే పాపం వాడిని తలచుకుంటే జాలేసేది.

నెలలో మంచి రోజులున్నాయని సిద్ధాంతి చెప్పడం చాలు ఓ వారం సెలవు పడేసి ఊర్లు పట్టి తిరగడం.

పరీక్ష రిజల్ట్ కోసం వేచి చూసే స్టూడెంట్లా

ఎదురుచూడ్డం. 'పెళ్ళి చూపుల కోసం ఇచ్చిన కారు అద్దె డబ్బుతో ఎంచక్కా కొత్త కారు వచ్చే సేది. ఇన్ని సంబంధాలు చూడాల్సొస్తుందని ముందే తెలిస్తే అప్పుడే లోన్ పెట్టి కారు కొనేసే వాణ్ణి'. మనసులో మౌనంగా బాధ పడేవాడు.

"నాన్నా, మరింక పెళ్ళి చూపులకు నేను రాను. ఈ జన్మకి బ్రహ్మచారిగా ఉండడానికైనా రెడీయే గానీ మరెక్కడకీ రాను" తండ్రితో ఒక రోజు చెప్పేశాడు క్రిష్ణ.

పెళ్ళిచూపులు మొదలయిన కొత్తలో చాలా కోరికలుండేవి క్రిష్ణకు. ఇప్పుడు అవేవీ కావాలని అడగడం లేదు. కేవలం అమ్మాయి దొరికితే చాలనుకునే స్థితికి వచ్చేశాడు.

ఏ దేవుడు కరుణించాడో మరి శుభవార్త విన్నాను క్రిష్ణ గురించి.

ఆత్రుతగా ఫోన్ చేస్తే వాడి ఫోన్ అవుటాఫ్ కవరేజ్ చెబ్తోంది. వాళ్ళ నాన్నకి చేసి మాట్లాడితే విషయం తెలిసింది.

క్రిష్ణ చేసుకోబోయే అమ్మాయి హోటల్ మేనేజ్‌మెంట్ కోర్స్ చేసి ఏకంగా హోటల్ నడుపుతోంది... తల్లీతండ్రీ చిన్నప్పుడే పోయారు... ఒంటరిగా ఉంటోంది. దినపత్రికలో ఏడ్ చూసి స్వయంగా వెళ్ళి మాట్లాడుకుని ఓ.కే చేసుకున్నాడట క్రిష్ణ.

నా మనసెందుకో హాయిగా అన్పించింది.

వాడు నా క్లోజ్ ఫ్రెండ్ మరి... వాడితో మాట్లాడి చెప్పాలనుకున్నా... ప్చ్! దొరకలేదు



వాడు.

ఒక డౌట్ మాత్రం మైండ్ లో పీడిస్తోంది.

'ఇంతకీ ఈ అమ్మాయికైనా వంట వచ్చా?'.

ఆ సాయంత్రం క్రిష్ణ దగ్గర నుండి కాల్ వచ్చింది.

"ఒరేయ్. ఇప్పటికి నాక్కావాల్సిన అమ్మాయి దొరికిందిరా" చెప్పాడు సంతోషంగా.

"అలాగా! కంగ్రాట్స్ రా!...' మనస్ఫూర్తిగా అభినందించాను.

"థేంక్సురా! నీకో విషయం తెలుసా? నేను చేసుకోబోయే అమ్మాయి వంటలు బాగా చేస్తుంది. మంచి వంటలు రుచిగా వండడం ఆమెకు సరదా! అసలు తనే హోటల్ నడుపుతుంది. నేనా అమ్మాయి బయోడేటాలో రుచికరంగా వంటలు చేయగలదని చదివాకనే వెళ్ళాను ." క్రిష్ణ ఇంకా చెప్పుకు పోతున్నాడు.

అవును మరి పదేళ్ళ నిరీక్షణ తర్వాత కుదిరితే ఇలాగే సంబరపడతారు మరి.

✦✦✦

"సార్. సీతమ్మధార వచ్చేసింది. దిగండి.' కుదుపుతున్నాడు ఆటో డ్రైవర్.

"అప్పుడే వచ్చేసిందా?" బయటకి వినబడేలా నేనన్న మాటలు విని–

"అదేంటి సార్! అంత సేపు డ్రైవింగ్ చేస్తే అప్పుడేనా అంటున్నారు!" ఆటోవాడు అడుగుతున్నాడు.

"ఏంలేదు. నీ గురించి కాదు బాబు!" చెప్పేసి డబ్బులిచ్చి గిఫ్ట్ పేక్ పట్టుకొని కళ్యాణ మండపం వైపు నడిచాను.

✦✦✦

పెళ్ళయిన మూడు రోజుల తరువాత క్రిష్ణ నుండి ఫోన్ వస్తే సంథోషంగా రిసీవ్ చేసుకున్నాను.

"ఒరేయ్! మోస పోయన్రా! ఇందిరకు వంట రాదటా! మా నాన్న, వాళ్ళ ఫ్రెండ్స్ కలిసి... ప్లాన్ చేసి, పేపర్ యాడ్ ఇచ్చి... నేను పెళ్ళికి ఒప్పుకునేలా చేసార్రా!ఇందిర ప్రాబ్లం కూడా వంట రాక పోవడమే..." క్రిష్ణ ఇంకేదో చెబుతునే ఉన్నాడు.

నాకు నవ్వాగడం లేదు!



నవ్వుల టపాసులు



కథ

కలుపుకు పోతాం రండి!

జీడిగుంట నరసింహమూర్తి
9866187886

ఏమాటకామాట చెప్పుకోవాలి... సుందరానికి సుగర్ వచ్చిన తర్వాత ఒక 'క్రమబద్ధమైన' జీవితం నుండి క్రమబద్ధమైన జీవితానికి అలవాటు పడుతున్నాడు.

ఒకప్పుడు రోడ్లమీద అడ్డమైన గడ్డి తిన్నందుకు ఇప్పుడు దాని ఫలితాన్ని అనుభవిస్తున్నాడు.

తన బంధువుల్లో, స్నేహితుల్లో, కొలీగ్స్‌లో ఎవర్ని చూసినా ఎవర్ని అడిగినా...

"అదేంటోయ్! కొత్తగా అడుగుతున్నావ్? నాకు సుగర్ లేకపోవడం ఏమిటి? నేనెలా కనబడుతున్నాను అసలు? ఇప్పుడు మళ్ళీ మళ్ళీ అడక్కుండా చెబుతున్నాను. సరిగ్గా చెవులు రిక్కరించుకుని విను. నాకు సుగర్ ఉంది... బి.పి. ఉంది... కొలెస్ట్రల్ ఉంది... ఇంకా థైరాయిడ్ అవీ చెక్ చేయించుకోలేదు." ఇలా ఉంటుంది వాళ్ళ జవాబు.

అయితే సుందరానికి ఈ రోగాలు ఇంకా అంటలేదని వాళ్ళందరిని గుర్రుగా ఉండేది.

చాలాసార్లు– "నీది మాతో కల్సిపోయే స్వభావం కాదు" అంటూండే వాళ్ళు. అంటే వాళ్ళ ఉద్దేశంలో ఆ రోగాలు తనక్కూడా త్వరగా వస్తే వాళ్ళల్లో కలిపేసుకుందామని. అందుకే అంటీముట్టనట్టు ఒక అంటురోగిని చూస్తున్నట్టు ఎడంగా ఉంచే వాళ్ళు.

ఇన్నాళ్ళకు వాళ్ళ కోరిక ఫలించింది.

ఇప్పుడు ఎక్కడకు పడితే అక్కడకు భుజం మీద చెయ్యి వేసుకొని తీసుకువెళ్తున్నారు.

నిజానికి సుందరానికి చాలాసార్లు అన్పించేది. ప్రతివారు తనని పురుగుని చూసినట్లు చూడడం, కేవలం ప్లేటులో జిలేబీలు, లడ్డూలు పెట్టి "తినరా తిను ఎన్నాళ్ళు తింటావో మేము చూస్తాంగా?... ఏదో ఒకనాడు నిన్ను మాలో కలుపుకోకుండా ఉంటామా?" అంటూ 'దిష్టి' కొట్టని రోజంటూ లేదు.

"మా కుటుంబంలో వీడు తప్పు పుట్టాడండి. వీడికెందువల్లో 'సుగర్' దగ్గరికి రాలేదు" అంటూ సుందరం అన్నదమ్ములు పలు సందర్భాల్లో కల్సినప్పుడు మాట్లాడుకోవటం విన్నాడు.

వారంరోజుల క్రితం వాళ్ళ కాలనీలో ఎవరో కొత్తగా డయాబెటిక్ సెంటర్' పెట్టడంతో, కొత్త



హాస్పటల్లో...
"ఏమ్మా! మీ వారికి మతిమరుపు బాగా పెరిగిందని ఎలా గుర్తించావ్" అడిగాడు డాక్టర్ గిరీష్. పేషంట్ భార్య లలితతో.
"మొన్న మా మ్యారేజ్ డేని గుర్తు చేస్తే... నా పెళ్ళి రోజు నీ పెళ్ళిరోజు ఒకే రోజు ఎలా వచ్చాయి? వాటే...కో ఇన్సి డెంట్ అని ఆశ్చర్యపోయారండి" చెప్పింది బాధపడ్తు లలిత.

వాళ్ళను ప్రోత్సహించాలన్న దృక్పథం కల సుందరం విపరీతమైన ట్రాఫిక్ ఉన్న రోడ్డు దాటుకుని ఆ సెంటర్‌లోకి జొరపడ్డాడు.

"బాగుందండి. ఇటువంటివి ఇంకా ఇంకా రావాలి. ఈ కొత్త కాలనీలో మిమ్మల్ని చూశాక మరికొన్ని డిస్పెన్సరీలు రావాలని కోరుకుం టూ నా వంతు సహకారంగా ఈ రోజు టెస్టు చేయించుకోవాలనుకుంటున్నాను." అంటూ సుందరం బ్లడ్ శాంపిల్ కోసం చెయ్యి చాపాడు.

మధ్యాహ్నం రెండు గంటల తర్వాత రిపోర్టు ఇస్తూ "ఏమిటి సార్! ఈ మధ్య సుగర్ చూపిం చుకోవడం లేదా ఏమిటి? కళ్ళు తిరగటం, విపరీతమైన నీరసం, కుప్ప కూలిపోవడం లాంటివేమైనా ఉన్నాయా? ఇప్పుడు మీకు చూపిస్తున్న రీడింగుకు ఒక్కోసారి 'కోమా'లోకి వెళ్ళిపోయే అవకాశం ఉంది. ఈ రోజు హాస్పి టల్లో జాయిన్ అవుతారా?" అంటూ ప్రశ్నిం చాడు డాక్టర్ భయభ్రాంతితో చూస్తూ.

"అలాంటిదేమీ ఉండదండి. నేను ఆరోగ్యం గానే ఉన్నాను. పొద్దున్న ఒకటి రెండుసార్లు చెఱకు గడలు తిన్నాను. ఇంకెవరో లడ్డూ ప్రసా దంగా పెడితే తిన్నాను. బహుశా దానివల్ల ఎక్కువ చూపిస్తోందేమో?" అన్నాడు సుందరం వెర్రిమొహం వేసుకుని.

లోపల మాత్రం ఆందోళన పెరిగిపోతోంది. అతనికి తన యావన్మంది బంధుగణం, స్నేహి తులు గుర్తుకు వచ్చారు.

"ఒరేయ్! మీ కోరిక తీరిందిరా. మీ దయ వల్ల నాకూ సుగర్ వచ్చేసింది. బలవంతాన నన్ను కూడా కలిపేసుకున్నారు కదరా!" అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

ఏదో ప్రమోషన్ వచ్చినప్పుడు కంగ్రాట్యు లేషన్స్ చెప్పినట్లు సుందరానికి ఆ రోజంతా ఫోన్లలో ఒకటే హడావిడి.

"మూడొందలు కొద్దిగా ఎక్కువే అనుకో... నాల్గొందలున్నవాళ్ళు కూడా శుభ్రంగా తినేస్తు న్నారు. తిరిగేస్తున్నారు. ఇప్పుడు నువ్వు మాలో ఒక్కడివి. అది కంట్రోల్లో ఉండడానికి మా దగ్గర ఎన్నో ఉపాయాలు ఉన్నాయి. ఇంతకు ముందులా బిగుసుకుపోయి ఉండకుండా రోజూ ఫోన్‌లో మాట్లాడుతూ ఉండు... వారా నికోసారైనా మనమందరం కలిసి ఈ రోగాన్ని గురించి చర్చించుకోవాలి. దీన్ని తూర్పారా పెట్టాలి. ఇంకో విషయం. ఈ వెధవ రోగం ఎప్పుడొస్తుందోనని రోజూ భయపడి చచ్చే కన్నా ఒకసారి వచ్చేస్తే గుండెను రాయి చేసు కొని మందులు వాడేస్తూ బ్రతకేయచ్చు.

"ఏం లేదురా అబ్బాయ్!... సుగర్ గయ్యాళి పెళ్ళాం లాంటిది. వీళ్ళిద్దరిని మచ్చిక చేసు కుంటే జీవితం సుఖంగా ఉంటుంది.... ఏది ఏమయినా 'బెస్టాఫ్‌లక్' అంటూ సుందరానికి

బాగా దగ్గరి వాళ్ళల్లో కొంతమంది ప్రబోధాలు చేశారు.

ఇప్పుడు సుందరానికి జీవితమంటే సుగర్, సుగర్ అంటే జీవితం అన్నట్లుగా అయి పోయింది.

ఇంటర్నెట్ తెరిచి సుగర్ గురించి ఎన్నో రకాల వ్యాసాలను డౌన్‌లోడ్ చేసుకున్నాడు.

రకరకాల హెల్త్, మాగజైన్లు కొనేసి పార్కు ల్లోను, రైల్వేస్టేషన్లలోను కూర్చుని చదివేస్తు న్నాడు.

'డయాబెటిక్' వ్యాసంలో మూడున్నర పేజీ లు తినకూడనివి, ఒక అరపేజి పరవాలేదు తినొచ్చు అన్న 'డైట్' చదివాక... సుందరానికి మెల్లిమెల్లిగా జీవితం మీద విరక్తి పుట్టుకు రాసాగింది.

పైగా ఈ రోగానికి అప్పచెల్లెళ్ళులా బి.పి. కొలెస్ట్రాల్ అండగా ఉంటాయట. ఆ ముగ్గురికి ఏదోరోజు దెబ్బలాట వస్తే ఇక శాల్తీ గల్లంతన్న మాట.

సుందరంలో వెర్రి నీరసం పుట్టుకొచ్చింది. కళ్ళు బైర్లు కమ్మి కమ్మి కంట్లో దారాల్లాగా అడ్డుపడుతున్నాయి. ఆఫీసుకు ఎక్కువగా సెలవు పెట్టేస్తున్నాడు. ఈ మధ్య ప్రమోసన్ కోసం తెగ ప్రయత్నం చేసాడు... అది రాలేదు కాని ఈ ప్రమోషన్ మాత్రం వచ్చింది.

"మీ సుగర్ కాదు కాని ఇంట్లో అందరం మాడిపోయి ఛస్తున్నాము... బియ్యం కొనడం తగ్గించేసి గోధుమన్నం తినమంటున్నారు.

దుంపకూరలు బంద్... పళ్ళు కొనడం మానేశారు... ఇంట్లో అందరికి చప్పిడి కూరే. బయట నానా చెత్తా, గడ్డి తిని మీరు సుగర్ తెచ్చుకుంటే, అన్నీ మానేసి మీతో పాటు పత్యాలు చేసి త్వరలో మేం కూడా సుగర్ తెచ్చు కొనేటట్లుగా ఉన్నాం" అంది సుందరం భార్య రోజూ అతను ఇంట్లో పెట్టే టార్చర్ భరించలేక.

"వద్దు వద్దు మన చుట్టాలంతా అనుక్షణం మాతో కల్సిపో" అంటూ పగసాధించి వాళ్ళల్లో కలిపేసుకున్నారు. కనీసం నువ్వు పిల్లలైనా సుఖంగా ఉండండి" అంటూ సుందరం సుగర్ పట్టిన ఒళ్ళుతో అక్కడి నుండి భారంగా కదిలాడు.

నవ్వుల జువ్వలు





కథ

ముద్దు గుమ్మలా మజాకా!

డా॥ మంతెన సూర్యనారాయణ రాజు
0000000

పక్కపక్కనే ఉన్న రెండు అపార్ట్‌మెంట్లలో నివశించే ఆడాళ్ళంతా కలిసి కార్తీక మాసం వనభోజనాలు ఏర్పాటుచేసుకొని... రెండు క్వాలీస్ వేనుల్లో బయల్దేరారు. పోగుబడిన సొమ్ముతో ముందుగానే హోటల్‌కి కేటరింగ్ ఇచ్చారు. వాళ్ళే టిఫిన్లతో బాటు సప్లయర్లని కూడా పంపిస్తామని చెప్పారు.

చక్కగా విశాలమైన ఊరినానుకుని వున్న తోటలో చిన్నగెస్ట్‌హౌస్ దగ్గర లగేజీలు దింపుకున్నారు. అంతక్రితమే హోటల్ వాళ్ళు ఆటోలో తినుబండారాలు అవీ పట్టుకొచ్చి వేచి చూస్తున్నారు.

వెళ్ళగానే అంతా తృప్తిగా టిఫిన్లు మెక్కి కాఫీ, టీలు మహిళామణులు ఎవరికి నచ్చింది వాళ్ళు తాగారు. అనంతరం అంత్యాక్షరి పాటల ప్రోగ్రాం కండక్టు చేయబడింది. తర్వాత చిన్నా పెద్దా బండా బక్క ముసలి ముతక అంతా కబడ్డీ ఆడారు.

అయితే పదిన్నర గంటలకు అందరూ ఇంకోసారి టీలు, కాఫీలు చప్పరించి ఉత్తేజితులయ్యారు. ఆ మహిళామణులందరికీ కెప్టెన్ చెల్లాయమ్మ. ఆమె ఆ రెండు అపార్టుమెంట్లలోను తలలో నాలుకగా మెలిగే నాయకురాలు.

